చందా వివరములు
ఆంధ్ర పత్రిక
(అదివారపు సంచికతో సహా)

	రూ	అ.	పై
సంవత్సర చందా ...	26	0	0
అర్ధ సంవత్సర చందా ...	13	8	0
మూడు మాసముల చందా...	6	12	0
నెల చందా	2	4	0

విడిప్రతి ఆదివారం 2 అణాలు,
ఇతర దినములు 1 అణా.
కార్యాలయము, ఆంధ్ర పత్రిక, మద్రాసు-2.

ఆంధ్రపత్రిక

కైవార్ గారి ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలనురాలనీయదు
తలబాధలనునివారించును

THE ANDHRA PATRIKA - MADRAS. సంపుటం 43. సంచిక 230 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO శుక్రవారం 23-11-1956 Reg. No.M 1118 6 పేజీలు 1 అణా

సిరియాపైకి ఇజ్రేల్

సమితిలో పిర్యాదు

బ్రిటన్, ఫ్రాన్సుల అండతో సైన్యాల కేంద్రీకరణ

న్యూయార్క్, నవంబరు 21: సిరియా, ఇజ్రాయిల్ సరిహద్దులోను, జోర్డాన్, ఇజ్రాయిల్ సరిహద్దులోను బ్రిటిష్, ఫ్రెంచి సైన్యాలతో కలిసి ఇజ్రాయిల్ సైన్యాల కేంద్రీకరణ జరుగుతోందని సమితిలో సిరియా ప్రతినిధి ఫిర్యాదు చేశారు.

సమితిలో హంగరీపై దర్శ జరుగుతూండగా కళ్లుగప్పికొని సిరియాప్రతినిధి శ్రీ ఫరీడ్ జైనిద్దీన్ తన ప్రభుత్వం పంపిన వార్తను చదివి వినిపించారు.

"పోరాటాన్ని తక్షణమే విరమించమని సమితి తీర్మానాలు చేసినా సిరియా, ఇజ్రాయిల్ సరిహద్దులోను, జోర్డాన్, ఇజ్రాయిల్ సరిహద్దులోను ఇజ్రాయిల్ ప్రభుత్వం సైన్యాలను అసంఖ్యాకంగా కేంద్రీకరిస్తోంది. ఈ తర్వాతలో బ్రిటన్, ఫ్రాన్సు సైన్యాలు కూడా పాలస్థానాయి పశ్చిమాసియాలోని శాంతి భద్రతలకు బ్రిటన్, ఫ్రాన్సు, ఇజ్రాయిల్ సైన్యాలవల్ల తిరిగి విఘాతం కలిగే ప్రమాదం ఉంది. ఈ చర్యవల్ల ఈ దేశాల దురాక్రమణ తత్వం స్పష్టంగా వెల్లడిఅయింది" అని సిరియా ప్రభుత్వం తంపిన వార్తలో ఉంది. ఈ సమాచారాన్ని సమితిలోను భద్రతామండలిలోను తెలియజేయమని తన ప్రతినిధిని కోరింది. ఈ సమస్యను సమితి సర్వసభ్య సమావేశం తక్షణమే పరిశీలించాలనికూడా సిరియా ప్రభుత్వం కోరింది.

బ్రిటన్, ఫ్రాన్సుల సైన్యాలు లేవట

సిరియా ప్రతినిధి ఆరోపణ నిజం కాదనీ, సిరియా, జోర్డాన్ సరిహద్దులో తమ సైన్యాలు లేవనీ బ్రిటన్, ఫ్రాన్సు ప్రతినిధులు అన్నారు.

శ్రీ జైనిద్దీన్ మాట్లాడుతూ ఇలా చెప్పారు: "రెండు వారాలుగా సిరియాపై బ్రిటిష్, ఫ్రెంచి, ఇజ్రాయిల్ దేశాల విమానాలు తిరుగుతున్నాయి. ఈ విమానాలకు కొన్నిచోట్ల సిరియా విమానాలతో ఘర్షణ కూడా జరిగింది. ఈ సరిహద్దులలో సైన్యాలను కేంద్రీకరించాలన్న ప్రయత్నం ఎప్పటి నుంచో జరుగుతోంది. అదివరకటి పరిస్థితి ప్రమాదకరంగా ఉందని గుర్తించిన వారికి ఈ వార్త ఆశ్చర్యకరమైంది ఏమీ కాదు. ఈ విషయాన్ని సమితి పరిశీలించి తగిన చర్య తీసికోవాలి"

పై వార్తను బ్రిటన్ ప్రతినిధి ప్రతిభటించారు. ఇజ్రాయిల్‌లో అనేక బ్రిటన్ సైన్యాలు లేవేలేవని ఆయన అన్నారు కొద్దికాలం క్రితం జోర్డాన్‌లోనికి సిరియా సైన్యాలే విచ్చాయి కాని బ్రిటన్ సైన్యాలు సిరియా సరిహద్దులలోనికి వెళ్లలేదట. ఫ్రెంచి ప్రతినిధికూడా సిరియా ప్రభుత్వ వార్తను ఖండించారు.

సిరియా సరిహద్దులోని పరిస్థితిని సమితి కార్యదర్శికి నివేదించామనీ, ఆయనతో తిరువాతి మాట్లాడతామనీ సిరియా ప్రతినిధి తెలిపారు. ప్రస్తుతం జరిగే హంగరీ చర్చను వాయిదా వేయడం ఇష్టంలేదని కూడా ఆయన అన్నారు.

బ్రిటన్, ఫ్రెంచి, ఇజ్రాయిల్ విమానాలు సిరియా సరిహద్దులమీదుగా 21 మార్లు ప్రవేశించాయనీ, వీటిలో రెండు కూలిపడగొట్టామనీ, ఈ పడగొట్టిన వాటిలో ఒకటి బ్రిటనదేనీకూడా తెలిపారు.

సిరియాలోనికి రష్యాసైన్యాల ప్రవేశాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఈ ఆరోపణ చేస్తున్నారా అని అడుగగా సిరియాలో బ్రిటన్ విమానాలుకాని, స్వచ్ఛంద సేవకులుకాని, విపణులు కాని లేరని సమాధానం చెప్పారు.

ప్రస్తుత పరిస్థితిలో రష్యా సహాయాన్ని సిరియా కోరుతుందా అన్న ప్రశ్నకు గురాక్రమణ జారీనుండి ఒక దేశాన్ని రక్షించడం సమితిలోని అన్ని రాజ్యాల కర్తవ్యం అన్నారు. సమితిసైన్యాన్ని సిరియా కోరుతుందా అనే ప్రశ్నపై వ్యాఖ్యానించడానికి ఆయన నిరాకరించారు.

సమితి కార్యదర్శికి పంపిన లేఖలోని

(రెండవ పేజీ కాలం చూడుడు)

భీమా ఉద్యోగుల ప్రవర్తన

లోక్‌సభలో మంత్రి విమర్శ

కమ్యూనిస్టు సభ్యుని పర్షణ

న్యూఢిల్లీ, నవంబరు 21: జాతీయ భీమా కార్పొరేషన్ ఉద్యోగులలో క్రమశిక్షణ అనేది లేకపోవడం వల్ల, ఆ కార్పొరేషన్ పని సరిగ్గా జరగడం లేదని ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు లోక్‌సభలో విశదం చేశారు.

ఈ సందర్భంలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పాధన్‌సుప్తా, ఆర్థిక మంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి మధ్య కొంతి వాగ్వివాదం కూడా జరిగింది.

కార్పొరేషన్ ఉద్యోగులు తమ జీతాలు సరిగ్గా వుండాలని అడగడం క్రమశిక్షణకు ఏమన్నా భంగమా? అని శ్రీ పాధన్‌సుప్తా ప్రశ్నించారు.

అట్లా అడగడం క్రమశిక్షణకు భంగం అని నేను అనడంలేదు. జీతాలు పెంచమనడము, అందుకోసం కొంతి ఆందోళన చెయ్యడము ధర్మమే కాని మొన్న నేను మద్రాసు పోయినప్పుడు కార్పొరేషన్‌కు చెందిన ఒక కార్యాలయాన్ని చూడ్డానికిపోగా, అక్కడి ఉద్యోగులు మెట్లకు అడ్డంగా నిలబడ్డారు. మేగాక 11 నుంచి 1½ దాకా తమ లోపలికి రాకుండా మొరాయించారు. ఇది క్రమశిక్షణ ఎంతో మాత్రము కాదు. గౌరవప్రభ్యుని పార్టీ దీనికంతకు కారణం అని నేను పేరుపెట్టి పక్కరలేదు అన్నారు.

యథార్థం

కమ్యూనిస్టులకు అబద్ధం

శ్రీ పాధన్‌సుప్తా ఆరోపణ నిజం కాదన్నారు. మీరు అబద్ధాలు ఆడుతున్నారు. మీ మాటలు రుజువు చెయ్యండి అని ఆర్థికమంత్రిని అడిగారు.

అవును యథార్థం అంతా గౌరవ సభ్యుడికి అబద్ధంగా కన్పిస్తుంది అని సమాధానం ఇచ్చారు.

పోలండ్‌లో రష్యాపీఠం

సైన్యాలు ఉండాలని ప్రధాని అంగీకారం

వార్సా, నవంబరు 21: జర్మనీని పునరాయుధీకరణం చేసే ప్రమాదం ఉండడంవల్లనూ, ప్రస్తుతం అంతర్జాతీయ పరిస్థితి దృష్ట్యానూ పోలండ్‌లో రష్యా సైన్యాలు ఉండి తీరవలసిందేనని పోలండ్ ప్రధాని శ్రీ సిరాంకేవిచ్ అన్నారు. ఈ సోవియట్ సైన్యాలవల్ల పోలండ్ సార్వభౌమాధిపత్యానికి ఎంతో భంగం కలగదనీ, ఆ సైన్యాలు తమ అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం చేసికోవనీకూడా ఆయన అన్నారు.

పోలియట్, పోలండ్ అధ్యక్షుల సంయుక్త ప్రకటన చరిత్రాత్మక మైనదని పార్లమెంటులో ప్రధాని వివరించారు. పోలండ్ ఋణాలను రద్దుచేయడానికీ, 1957 లో 14 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు సంపడానికీ, దీర్ఘకాల ఋణంగా 70 కోట్ల రూబెల్స్ ఈయడానికీ రష్యా అంగీకరించిందనీ, దీనికి సంబంధించిన చర్చలన్నీ ఉభయపక్షాల సమాన హోదాలో జరిగాయనీ, ఇందువల్ల పోలండ్ ప్రతిపత్తికి ఎలాంటి భంగమూ రాదనీకూడా ఆయన తెలిపారు.

వెనుకబడినజాతుల అభివృద్ధి

పరిశీలనకు ప్రత్యేకంగా సంఘం

న్యూఢిల్లీ, నవంబరు 21: వెనకబడి వున్నవారి ఉద్ధరణకోసం జరిగిన పనులను సమీక్షించడంకోసం కాను కేంద్ర ప్రభుత్వం ఒక సమితిని సంఘాన్ని నియమిస్తున్నట్లు జీవియాంగ వ్యవహారాల మంత్రి శ్రీ బి. ఎన్ దాతార్ నేడు లోక్‌సభలో వెల్లడిచేశారు.

జిబ్రాల్టర్‌ను బ్రిటన్ వదిలి పోవాలని స్పెయిన్ వాదం

ఈ జిప్టు వ్యవహారం లాగానే పరిణామం?

సమితిదాకా పోకుండా తేల్తుందని మాడ్రిడ్ ఆశ

న్యూయార్క్, నవంబరు 22: జిబ్రాల్టర్ వివాదం బ్రిటన్‌తో సానుకూలంగానే పరిష్కారం అవుతుందని తమ ప్రభుత్వం భావిస్తోందనీ, అందువల్ల, ఈ సమస్యను సమితి పరిశీలనకు తీసికొనిరావలిసిన అవసరం కలగదని సమితిలో స్పెయిన్ ప్రతినిధి ప్రకటించారు.

సూయజ్ మరమ్మతు

సేనలుతొలగిన తర్వాతనే

నాసర్ హామర్‌షెల్డ్ ఒప్పందం

న్యూయార్క్, నవంబరు 21: ఈజిప్టు భూభాగంనుండి నిర్దేశ సైన్యాల ఉపసంహరణ జరిగిన తరువాతనే సూయజ్ కాలువ మరమ్మతుల విషయం పరిశీలించాలని సమితిలో హామర్‌షెల్డ్ స్పష్టం చేశారు

ఈజిప్టు అధ్యక్షుడు శ్రీ నాసర్‌తో జరిగిన ఒప్పందాన్ని వివరిస్తూ సమితి కార్యదర్శి ఇలా తెలియజేశారు. "సదరు ఐదు 2, 7 లో సమితి చేసిన తీర్మానాల ప్రకారం ఈజిప్టు నుండి విదేశ సైన్యాల ఉపసంహరణ ఎంతో మాత్రం జరగలేదు ఈ విషయాన్ని నేను క్రిందటి వారం కైరోకు వెళ్ళినప్పుడు మాకూ ఈజిప్టు భూభాగం నుండి విదేశ సైన్యాల ఉపసంహరణ జరిగిన తర్వాతనే సూయజ్ మరమ్మతుల విషయం ఆలోచించాలని శ్రీ నాసర్ అన్నారు. దీనికి నేను ఆమోదించాను

"సూయజ్ కాలువను బాగు చేసే విషయాన్ని ప్రస్తుత వివాదంలో తలమునకలయిన దేశాలన్నింటికీ అప్పగించాలి. సమితి నిపుణసహాయ కార్యక్రమానుసారం వీరికి అవసరమైన సహాయం చేయాలి."

ఈ కాలువ మరమ్మతులకు ఎంత డబ్బు ఖర్చుఅయ్యేదీ ఈయన సమితికి సమర్పించిన ఈ నివేదికలో పేర్కొనలేదు కాని కొన్ని ప్రాథమిక ఖర్చులను గాను కొంతి సొమ్మును వెచ్చించే అధికారం మాత్రం తమకు ఈయమని కోరారు ఈ ఖర్చులకు కూడా ఎంత సొమ్ము కావాలో ఇప్పుడే చెప్పలేమన్నారు

ఈజిప్ట్ అనుమతితోనే

ఈజిప్టు భూభాగంలో సమితి దళం ఉండేవిషయమై సమితి తీర్మానానికి అనుగుణంగా నాసర్‌తో ఒప్పందం కుదిరిందనీ, ఈ సైన్యం ఈజిప్టు అనుమతికి లోబడే వ్యవహరిస్తుందనీ ఈయన సమర్పించిన రెండవ నివేదికలో పేర్కొన్నారు

ఈజిప్టులో సమితి దళం నిర్వహించే పనులను కూడా ఈయన నివేదికలో పేర్కొనలేదు. సమితి తీర్మానంలో పేర్కొన్న ప్రకారమే ఈదళం పని చేస్తుందని సమితి కార్యాలయం భావిస్తున్నాయి సూయజ్ కాలువ పునర్వ్యవస్థీకరణ పూర్తిగా పరిష్కారం అయ్యే వరకూ సమితి సేనలు ఉండాలని బ్రిటన్, ఫ్రాన్సులు కోరుతున్నాయి. సమితి దళ కార్యక్రమం పూర్తి అయ్యే వరకూ ఈ సైన్యాన్ని ఉంచాలని సమితి కార్యదర్శి అన్నారు.

సమితిదళ కార్యక్రమంపైనా, ఈ సైన్యాలు ఈజిప్టులో ఉండేకాలం పైనా సమితి, ఈజిప్టు ప్రభుత్వాలు ఒప్పందం చేసికొంటాయనీ, ఈ ఒప్పందం సమితి తీర్మానానికి లోబడి కుదుర్చుకుంటాయనీ ఈయన నివేదికలో పేర్కొన్నారు.

ఈడెన్ పిరపుణు?

బట్లర్ ప్రధాని అయ్యే సూచన

లండన్, నవంబర్ 21: బ్రిటిష్ ప్రధాని సర్ ఆంతోనీ ఈడెన్, మూడు వారాలపాటు విశ్రాంతి తీసుకునే నిమిత్తం, శుక్రవారం నాడు జమైకాకు బయలుదేరి వెళ్లారని అధికారులు ప్రకటించారు. అసలు ఈడెన్ ప్రధానిత్వం నుండి తప్పుకొంటారని బట్లర్ ప్రధాని అవుతాడని ఇక్కడ అనుకొంటున్నారు.

ప్రధాని అధికార నివాసంనుంచి వెలువడిన ప్రకటనలో ఈ విధంగా ఉన్నది "ప్రధానికి పూర్తి విశ్రాంతి అవసరమనీ, దీనికిగాను వారు లండన్ విడిచి కొద్ది వారాలపాటు ఇతరత్రా వెళ్ళాలనీ ప్రధాని వైద్యులు సిఫారసు చేశారు.

"వైద్యుల సలహా ప్రకారం జమైకాలో మూడు వారాలు విశ్రాంతి తీసుకునేందుకు శ్రీ ఈడెన్ నిశ్చయించుకున్నారు. శుక్రవారం సాయంత్రం ఈడెన్ దంపతులు లండన్ నుంచి బయలుదేరి వెళ్తారు."

సమితికి బ్రిటన్ ఫ్రాన్సుల సంజాయిషీ

న్యూయార్క్, నవంబరు21: సమితిలో విశ్వాసం ఉందని ఋజువు చేయడానికి నయిద్ రేవునుండి బ్రిటను ఒక సైనిక పటాలాన్ని ఉపసంహరిస్తుందని, శ్రీ హామర్‌షెల్డుకు వ్రాసిన లేఖలో పేర్కొన్నట్లు బ్రిటిషు విదేశాంగ మంత్రి శ్రీ లాయిడ్ ప్రకటించారు.

సూయజ్ ప్రాంతంనుండి ఫ్రెంచి సైన్యాలలో మూడింట రెండు వంతులను ఇదివరలోనే ఉపసంహరించారనీ, ఈ దళం నౌకాబలానికి చెందినదనీ సమితి కార్యదర్శికి ఫ్రెంచి విదేశాంగ మంత్రి తెలియజేసినట్లు తెలుస్తోంది

రామకృష్ణరావు ప్రమాణ స్వీకారం

తిరువేంద్రం, నవంబరు 22. డాక్టర్ బూర్గుల రామకృష్ణరావు, కేరళ గవర్నరుగా యీ ఉదయం 9 గంటలకు ప్రమాణస్వీకారం చేశారు.

కాబ్రి ప్రధానన్యాయమూర్తి పీరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు మద్రాసు గవర్నరుగా నియమితులైన శ్రీ ఏ. కె జాన్ ప్రభృతులు యీ ఉత్సవానికి వచ్చారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం

ముఖ్యమంత్రి భావం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 22: "ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకుంటే తెలంగాణ ప్రజలకు మరొక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయవలసివస్తుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందుకు చాలా ఖర్చు చేయవలసి వస్తుంది. పైగా కనీసం కొంత కాలమయినా ఈ ప్రాంతంలోని కళాశాలల పనికి అవరోధం వస్తుంది." అని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి చెప్పారు.

ఈవిషయాన్ని ముఖ్యమంత్రి ఇంకా ఇట్లా వివరించారు: "హైదరాబాదులో కేంద్ర ప్రభుత్వం తమ ఆధీనంలో విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడం చాలా పంతొమ్మిదవ శతాబ్దపు ఆలోచన. ఇప్పుడు ఎక్కడ సంగతి అక్కడ సమీపంలో పెయ్యి ఎకరాల స్థలాన్ని సమకూర్చడంతో సహా అందుకు అవసరమైన సౌకర్యాలన్నీ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయిస్తుంది"

ఆర్థిక పరిస్థితి అసలే అంతంత మాత్రంగా ఉన్నది కనుక కొత్త విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చెయ్యవలసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చాలా కష్టపడవలసి వస్తుంది"

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడి పదవి 1957 జనవరి నుంచి ఖాళీ అవుతుంది. ఆ ఖాళీని భర్తీ చేసే విషయమై ముఖ్యమంత్రి ఇట్లా చెప్పారు: "అనుభవజ్ఞుడైన విద్యావేత్తను ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడి పదవికి నియమించాలని నా అభిమతం. కొంతికాలం తరువాత ఈ విషయమై తుది నిర్ణయం చేస్తాను"

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడి పదవికి డాక్టరు కేశవాడ గోపాలరెడ్డిని నియమిస్తారని బయలుదేరిన వదంతులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా "ఆవంగతి నాకేమీ తెలియదు అయితే శ్రీ గోపాలరెడ్డి విశ్వవిద్యాలయం మనిషి. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో అయినకు ప్రధానమైన సంబంధాలు చాలా కాలంగా ఉన్నాయి. అయితే నాకు ఇది తోచలేదు. ఏమైనా సమయం వచ్చినప్పుడు ఈ విషయమై సమంజసమైన నిర్ణయం జరుగుతుంది."

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడి పదవికి డాక్టరు కేశవాడ గోపాలరెడ్డిని నియమిస్తారని బయలుదేరిన వదంతులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా "ఆవంగతి నాకేమీ తెలియదు అయితే శ్రీ గోపాలరెడ్డి విశ్వవిద్యాలయం మనిషి. ఆంధ్ర విశ్వవిద్యాలయంతో అయినకు ప్రధానమైన సంబంధాలు చాలా కాలంగా ఉన్నాయి. అయితే నాకు ఇది తోచలేదు. ఏమైనా సమయం వచ్చినప్పుడు ఈ విషయమై సమంజసమైన నిర్ణయం జరుగుతుంది."

నెల్లూరు వింజమూరు బస్సు పడిపోవడం

ఇద్దరు స్త్రీ ప్రయాణికుల అదృశ్యం

నాసర్ తరువాత చూస్తారు

ఈజిప్టురాయబారి మాట ఇచ్చాడని సురావర్దీ ప్రకటన

కైరో దూత్, నవంబర్ 21 ఈజిప్టులో ప్రశాంతి పరిస్థితి ఏర్పడడానికి శ్రీ నాసర్ తో సమావేశం ఏర్పాటు చేస్తానని కరాచీలో ఈజిప్టు రాయబారి మాట ఇచ్చారనీ, అంతేకాని నన్ను కైరో రమ్మని శ్రీ నాసర్ నిరాకరించడం లేదనీ శ్రీ సురావర్దీ అన్నారు.

అసలు జరిగిందేమంటే తన కైరో ప్రయాణం విషయం కరాచీలోని ఈజిప్టు రాయబారితో శ్రీ సురావర్దీ మాట్లాడారట. ఈజిప్టులో మామూలు పరిస్థితి ఏర్పడగానే శ్రీ నాసర్‌తో సమావేశం ఏర్పాటు చేస్తానని ఆయన పాక్ ప్రధానికి మాట ఇచ్చారట ఆంతేకాని సురావర్దీ కైరో వస్తానంటే శ్రీ నాసర్ నిరాకరించడ లేదట.

బాగ్దాద్ ఒప్పందంలోని ముస్లిం దేశాల సమావేశం ముగిసిన తరువాత లెబనాన్ అధ్యక్షునితో మాట్లాడడానికి సురావర్దీ ఇక్కడికి వచ్చారు. బాగ్దాద్ కూటమి నుంచి బ్రిటనుతో లగించాలని ముస్లిం రాజ్యాలు వాటికూడా నిర్ణయించాయా అని అడుగగా అలాంటి జరగలేదన్నారు. ఈ ముస్లిం దక్షిణమయ దేశాలలో ఈ సమావేశం వల్ల సౌహార్దత, సహకారాలు అభివృద్ధి పొందాయని కూడా ఆయన అన్నారు. తిరిగి ఈయన తిరు బాగ్దాద్ వెడతారని కొంటున్నారు

నెల్లూరు, నవంబరు 22: వింజమూరునుంచి నెల్లూరు వస్తున్న బస్సు ఒకటి మంగళవారంనాడు వరదలో చిక్కుకుపోయింది. గర్భిణీ స్త్రీ ఒకరూ, ఆమె తల్లీ బస్సులోంచి కొట్టుకుపోయినారు. ఇంతవరకూ దొరకలేదట.

వింజమూరునుంచి బస్సు వెలూరుకు వస్తూ ఒక వాగును దాటుతూండగా ఇంజను చెడిపోయింది బస్సు ఆటూ ఇటూ కదలకుండా నీటిలో నిలిచింది. అంతలో మరొక బస్సు అక్కడికి వచ్చింది నీటిలో నిలిచిపోయిన బస్సుకు తాళ్లుకట్టి రెండవ బస్సుచేత బయటికి లాగడానికి ప్రయత్నించారు. అంతలో తాళ్లు తెగిపోయినయి. పండ్ర పాడు చెరువు గట్టుకు గండిపడి ఆ నీరంతా ఈ వాగులోకి రావడంతో వరద ఎక్కువైంది. బస్సు కొంతదూరం కొట్టుకుపోయి బోల్తాపడ్డది. అప్పుడు అందులో వేడున్న ఈ ఇద్దరు స్త్రీలూ కొట్టుకుపోయినారు. మరి ఆరుగురు ప్రయాణీకులు ఆ బస్సులో అట్లాగే గట్టిగా దేనినో పట్టుకుని 24 గంటలు కూర్చున్నారు. ప్రాణాలతో బయటపడ్డారు.

ఒలింపిక్ క్రీడోత్సవాలు

ఎడింబరో ప్రభువుచే ప్రారంభోత్సవం

మెల్బోర్న్, నవంబరు 22: లక్షాయాభై వేలమంది సమక్షాన ఎడింబరో ప్రభువు నేడిక్కడ ప్రపంచంలో అగ్రశ్రేణికి చెందిన ఒలింపిక్ క్రీడోత్సవాలకు ప్రారంభోత్సవం చేశారు.

ఆంధ్రపత్రిక
సచిత్ర వార పత్రిక

28-11-56 బుధవారం — 60 పేజీలు వెల 4 అణాలు

★ ఈ వారం ప్రత్యేకాకర్షణలు ★

మాంత్రిక శిఖామణి గోడా సీతారామశాస్త్రిగారి
అద్భుత చర్యలు
రచన: యామిజాల

★

కొత్త బొమ్మల సీరియల్:
బుడుగు! చిచ్చుల పిడుగు!

★

శ్రీరామరక్ష [కొత్త శీర్షిక] —రాజకీయ వ్యాఖ్యలు
కవితావతరణం [ప్రాచీన గాథాలహరి] —పి. గణపతిశాస్త్రి
పసుపు కుంకుమ [కథ] —పురాణం సూర్యప్రకాశరావు
పెద్దమనిషి [నాటిక] —మంథా వెంకటరమణరావు
అనమర్థుని ఆదర్శం [కథ] —వారణాసి శ్రీరామమూర్తి
దొంగాటకం [కథ] —పి సరళాదేవి
ప్రత్యుపకారం [కథ] —పిళ్ళా సుబ్బారావు శాస్త్రి
పూత రేకులు చేసే పద్ధతి —ద్వివేదు విశాలాక్షి
ఈజిప్టుకు సమితి బలాలు —రాజకీయ వ్యాసం
స్త్రీలు: ఉన్నత విద్య —మతుకుమల్లి సుశీల

ఇంకా న్యూఢిల్లీ, లేఖ, సాగరగర్భంలో సాహసయాత్ర, గేయాలు, సినిమా, చిత్రాలు వగైరా.

కావలెను

ఈ క్రింది స్థలములకు ఆంధ్రపత్రిక, పచిత్ర వారపత్రిక, భారతులను స్వాస్వంతిబాధ్యతపై విక్రయించుకొనుటకు న్యూస్ వెండర్లు కావలెను.

ఊరు	జిల్లా
తేల్పోలు	కృష్ణా
కందుకూరు	నెల్లూరు

మేనేజరు, ఆంధ్రపత్రిక.

అమ్మకము

తుంచిసీటిలో నుండి పని చేయుచున్న ఒక 1944 లీస్ లెండ్ కెపెర్ లెట్ లారీ అమ్మబడును. మొత్తం 6 టైర్లు పరిస్థితి కొత్తగా నున్నట్లే కొనదలచినవారు నుండుగా ఈ దిగువ వారికి తెలుపుచు ఫ్యాక్టరీపద్దు ఉ॥ 7 నుండి 11 గంటల వరకు, మ॥ 1 గంటనుండి సా॥ 5 గంటల వరకు తనిఖీ చేసుకొనవచ్చును

మెసర్స్ ఆంధ్ర సిమెంట్ కంపెనీ, లిమిటెడ్ బాక్స్ పేట పోస్టు, విజయవాడ-2

స్మాల్ కాజస్ కోర్టు, మద్రాసు.

కాలా నెం. 6214/1956

వాది: ది కోరమాండల్ కాస్టింగ్స్ లిమిటెడ్.

ప్రతివాది: ఆర్. అప్పలస్వామి ఎస్. ఆర్. వి. & సన్స్ ప్రింటింగ్ వర్క్స్ విజయనగరం

తూ. 185 రాబట్టుకొను నిమిత్తం కాళ్ళకైన పైకాలా 30 11-56న జేదీన ఉ॥ 11 గంటకు 8 వ జడ్జి ఎదుట విచారణకై వాయిదా పడింది.

ఏం సుబ్రహ్మణ్యశర్మ, వాదికీలు.

కావలెను

వయస్సు 25 ఏండ్లలోపు నాగల కామర్సులో లేక ఫార్మసీపట్టబద్రులనుండి మెడికల్ రెప్రజెంటేటివుల క్రింద పని చేయుటకై దరఖాస్తులు కోరబడుచున్నవి.

దరఖాస్తులలో విద్యార్హత, వయస్సు ఉండి చోటు, బంకెము, రెగ్ తిదిరిన వివరములు లేకుండ ఎంత కాలములోనో తెలియజేయుచు, మీకు ఈ వృత్తి కోరుకొనుటలో అభిరుచులను 150 పదములలో తెల్పుచు ఈ దిగువ వారికి వ్రాయండి. కాప్సు నెం. 2282 C/o ఆంధ్రపత్రిక మద్రాసు-1.

టెండరు నోటీసు

తూర్పు గోదావరి జిల్లా పిఠాపురం గోకవరం గోదావరి పరవళ్లు కొట్టుకొను పోవుచున్న అంచు పిలుపులకు నీలం పెండర్లు గోదావరి హెడ్ వర్క్స్ దివిజను ఎగ్జిక్యూటివ్ యింజనీరు వారి ఆఫీసులో 11-12-1956 తేదీని 4 గంటల వరకు తీసుకొనబడును. ఆరోజున 4-0 గంటలకు తెరువబడును.

2 పెండరు డాక్యుమెంటులు ఎగ్జిక్యూటివ్ యింజనీరు ఆఫీసులో 1-12-56 వ తేదీనుండి 8-12-56 తేదీ వరకు ఆఫీసు పని చేయు కాలములో ఒక్కొక్కటి రు. 10-2-6 (నీళ్ళు టాక్సుతో సహా) ఆఫీసు మేనేజరుగారి దగ్గరనుండి కొనవలసియున్నవి.

కంట్రాక్టు ఫారం K2 ఫర్ కెపెక్టెడ్ (దరావత్తుసొమ్ము) 16000/- మూపరింటెండింగ్ యింజనీరు, ధవళేశ్వరం వర్కిల్ బి డబ్ల్యు. డి. ధవళేశ్వరం, 19-11-56.

ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ వర్కుస్ డిపార్టుమెంటు

పని పేరు: గుంటూరు ప్రభుత్వ వైద్య కళాశాలలో వసతులకై బ్లాకునకు కెండెక్ట అంతస్తును నిర్మించుట

పై నుదహరించిన పనికి సీలు చేసిన టెండరు యల్. యస్ ఫారములో శ్రీ విజయవాడ సర్కిల్ మూపరింటెండింగు ఇంజనీరు వారిచే వారి ఆఫీసులో 27-12-56 తేదీ పాయంత్రము 4 గంటల వరకు తీసుకొనబడును మిగతా వివరములకు శ్రీ మూపరింటెండింగు యింజనీరు గారికి దరఖాస్తు పెట్టుకొనవలెను

టెండరు ఫారాలకు రు. 10-2-6
ప్రధమ ధరావతు రు 7125/-
అదనపు ధరావతు రు 7125/-

టెండరు షెడ్యూల్సు నిమిత్తం దరఖాస్తుకు ఆఖరు తేదీ 10-12-1956.

(Sd) సి. కృష్ణారెడ్డి,
మూపరింటెండింగు ఇంజనీరు.
విజయవాడ సర్కిల్.

అతిమూత్ర వ్యాధి నెమ్మదించును

మూత్రంలో దక్కెరపోవడం అతిమూత్ర వ్యాధి (DIABETES) అంటారు. ఇది ఎంత ఉపద్రవకరమైన వ్యాధి అంటే, దీని పాలబడినవారు అరోగ్యాలారోగ్యమృత్యువుకు అవస్థపడుతూంటారు తత్ఫలితంలో ముఖ్యమైనవి క్షయ దాహం, అలసి, తరుగు దక్కెరతోగాని, లేక దక్కెరలేకుండా గాని మూత్రం అయుట వెడలుట, దురద పొదలైనవి దీనికి ధారమ్ అనేక వంశపారంపర్యము నిరోధనల వలితంగా తయారు కాబడినది, దీన్ని వాడటంవల్ల వేనకు వేల మందిమృత్యుముఖమునుండి బయటపడ్డారు దీన్ని వాడితే రెండవలేక మూడవ రోజు నుండే మూత్రంలో దక్కెర తగ్గింది అత్యధిక మూత్రంకూడా నివారిస్తుంది మూడురోజుల తర్వాత మీకు బాగా తేడా ఇస్తుంది దీనికి పత్యాలేదు ఇన్జెక్షన్లు అవసరం లేదు వివరములు గల ఇంగ్లీషు కరపత్రానికి వ్రాయండి ఉచితంగా పంపెదము.

తీవ్ర వ్యక్తుల బుడ్డి ఖరీదు రు. 6-12-0 ఇ

ప్యాకింగు పోస్టేజి ఉచితము

Venus Research Laboratory (A P)
P O. Box No 587, Calcutta

సామ్యవాదానికి పరిపూర్ణత్వం

భారతదేశమే కల్పిస్తుందని జయప్రకాశ్ బాబు

కోయంబత్తూరు, నవంబరు 21: "సామ్యవాదానికి యితర దేశాలకంటే, భారతదేశంలో తగినన్ని అంశములు ఉన్నాయి కాబట్టి భారతదేశమే యీ ఉద్యమానికి పూర్ణత్వాన్ని సిద్ధింపజేస్తుంది." అని "సముదాయం" అనే తమిళ సామ్యవాద దినపత్రికకు ప్రారంభోత్సవం జరుపుతూ పరోక్షదయబాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ చెప్పారు.

సామ్యవాదం; సర్వోదయం

వీరింకా యీవిధంగా అన్నారు. "సామ్యవాదానికి, సర్వోదయానికి ఎలాంటి విప్రతిపత్తి లేదు. ఏకకాలంలో నే వీటిని అనుసరించటానికి అవకాశం ఉన్నది."

"ఈ ఉద్యమాలు రెండు అతి విధంగా పురోగమించాలని నా ఆశయం."

"పాండ్యవాడ ఉద్యమంలో రాజకీయ పక్షాలు, కార్మిక ఏకీకరణ, సర్వోదయం, తమ తమ భాగాలు మాత్రమే. ఇందులో నిర్మాణాత్మకమైన ఉద్యమం సర్వోదయం.

పరమావధి

"సామ్యవాదం అంటే మానవులకి సంబంధించిన ఉద్యమం గా దేనిని నిర్మించ్చాను. మహాత్మాగాంధీ ప్రవచించిన సర్వోదయ సమాజం, సామ్యవాదానికి పరమావధి, ఈ సామ్యవాదనిలువలను ప్రజలు తమ నిత్యజీవితంలో అనుసరించగలిగినప్పుడే దీనికి పూర్ణత్వం సిద్ధిస్తుంది. ఈ విధానాన్ని కేవలం రాజకీయ పార్టీలు మాత్రమే కాకుండా పనిచేయటం అని దేశం."

ఈ విషయంలో పత్రికల కర్తవ్యంపై ప్రసంగిస్తూ శ్రీ జయప్రకాశ్ ఇలా అన్నారు "మనది ప్రజాస్వామ్య దేశం. మనదేశపు విధానాన్ని, పనులాన్ని యీ ప్రాతిపదికపై, పునర్నిర్మించాలి కృషి, సాగిస్తున్నాము ఈ లక్ష్యసాధనకు, పాలనకు, నిజాయితీగల పత్రికలు అత్యవసరం."

ప్రతిభావంతులను పోటీలేకుండా ఎన్నుకోవాలి

వరంగల్, నవంబర్ 21: "ప్రజాస్వామ్యం నిర్దుష్టంగా పనిచేయటానికి సుస్థిరమైన ప్రతిపక్షం అవసరం, దక్షతగల ఉత్తమ వ్యక్తులు నివసించాలి కాంగ్రెస్‌తో పోటీ లేకుండా ఎన్నిక కావాలని ఆచార్య వినోబాభావే సూచించారు. పండిత హృదయనాథ పంత్ జాతీయ పామర్థ్యంగల వ్యక్తులకు సూచా పోటీ లేకుండా ఎన్నిక అయ్యేందుకు అవకాశం కల్పించలేదేమో ఏనుబాలో తెలియటంలేదు వచ్చే ఎన్నికలలో సూచా కాంగ్రెస్, ప్రజాపక్షమాదిరి విజయం సాధించలేకపోతుంది కనుక అవసరం తప్పదని భావిస్తున్నాను" అని సర్వసేవా సంఘ పరామర్శకులు, ఎన్నికలపై తమ అభిప్రాయాలను వ్యక్తీకరిస్తూ శ్రీ జయప్రకాశ్ నారాయణ్ చెప్పారు.

సర్వసేవా సంఘ సర్వసభ్య సమితి ఎన్నికల విషయంలో సంఘం పైకి ఖరిని నిర్దేశిస్తూ, వచ్చే ఎన్నికలలో ఈసంఘం పోటీ చేయరాదనీ, ప్రజల ఏ పక్షానికి ఓటు చేసేదీ సూచా సంఘం సూచించదు రాదనీ తీర్మానించింది

రాష్ట్రంలో ఘంటల స్థితి

హైదరాబాదు, నవంబరు 21: ఈ నెల 8 వ తేదీతో అంతమైన వారంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని పంటలను గురించి ప్రకటించిన వివేదిక సమగ్రపరిచి చిత్రారు, కూర్చునో జాబరి జిల్లాలలో వరితోత, గుంటూరు, కర్నూలు, అనంతపురం జిల్లాలలో జొన్న, కోరి బాగా పాడుతున్నాయనీ, చిత్తూరులో రాగుల పంట బాగానే ఉన్నదనీ తెలుస్తోంది

ఆలవారు తాలవాకాలో కలరా: 11 మంది మృతి

హైదరాబాదు, నవంబరు 21 ఈ నెల 8 వ తేదీతో అంతమైన వారంలో ఆంధ్రప్రదేశ్ ప్రజారోగ్యశాఖ ప్రకటించిన వివేదిక సమగ్రపరిచి కర్నూలు జిల్లా ఆదోని తాలూకాలో కలరా వ్యాధి 27 మందికి సోకి 11 మంది మరణించారనీ, ఆళ్లగడ్డ, పందార్లపాడు తాలూకాలలో 14 మందికి మసూచికం సోకిందనీ తెలుస్తోంది

వ్యాధుల నిర్మూలనకు ప్రభుత్వం కనుదర్శాలు తీసుకుంటోంది.

విజయవాడ, నవంబరు 19 సమతా సాహితీ మండలి సభ్యులు నిన్న శ్రీమారత్నకవి పాఠశాలలో శ్రీ శీలకంఠం అధ్యక్షతన సమావేశమైనందులకు సూచా అధ్యక్షుడుగా శ్రీ అడపాతిమ్మారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

శూలవారిణి
కీడుపు నొప్పులకు
ఫిజిక్ అండ్ ఫిజిక్స్ లేబరేటరీస్
ఫోన్: అలువ ఫిజిక్స్ లేబరేటరీస్
177 గాంధీరోడ్ పోస్టు బాక్సు 5 విజయవాడ

బందరు పురపాలక సంఘం రాబడి

కమీషనర్ శ్రద్ధ తీసుకోవాలని కలెక్టరు సలహా

బందరు, నవంబరు 21: పన్నుల వసూళ్లు తృప్తికరంగా లేవన్నా, ఇతర పద్దులకు సంబంధించి వసూళ్లు తగ్గుతూ, బకాయి పడుతున్నా యని మాత్రం పట్టనుంది అభ్యాయంకూడా తగ్గిపోతోందని, పటిష్టపరుచుటకై కమీషనరు ఎక్కువ శ్రద్ధ వహించాలని 1955-56 పురపరిపాలనా నివేదిక పరిశీలించి కలెక్టరు శ్రీ యస్ రామేశం సలహా యిచ్చారు అని తెలిసినకలెక్టరు యింకా తీసుకోవలసిన చోటాలు

"కనీసం పాఠశాలకు ఎక్కువగా పశ్చాత్యులు హాజరుకావాలి. రోడ్లు మరమ్మతు జరగాలి చిలకలపూడి రోడ్డుపని చాలా ముఖ్యం ఉత్పత్తిపరిచేందు రోడ్డు వేయాలి. ఆక్షేపణీయమైన ఆక్రమణలను తొలగించి తిరిమ్మ బాటికి అనుమతులివ్వాలి ప్రాథమిక పాఠశాలలకు బ్లాక్బోర్డులు కాలాభిరళ బందరును పంపాలి హాజరుకూడా తృప్తికరంగా వుండాలి కాకుండానే పాఠశాలలో పరీక్షా ఫలితాలు నిరాశకరంగా వున్నాయి తిన్నగుల పరికట్టడానికి చర్యలు తీసుకోవాలి మురుగు కాల్వలను పరిశుద్ధంగా వుంచాలి."

బాలబాలికల సంక్షేమం

శ్రీ నెహ్రూ శ్రద్ధాసక్తులకు జోహార్లు

మద్రాసు, నవంబరు 20 బాలబాలికల సంక్షేమానికి, వారి పురోభివృద్ధికి ప్రధాని శ్రీ నెహ్రూ చూపుతున్న అత్యంత శ్రద్ధా పరిశ్రమలకు పెక్కు శ్లోకాలు తిరిగోత్సవ సభలో సంతోషం ప్రకటించారు.

అళ్ళగడ్డ

ఇక్కడ గొప్ప పూరేగింపు జరిగింది. శ్రీ పి. పి. తిమ్మారెడ్డి అధ్యక్షతన సభ జరిగింది. శ్రీ ఎ. జాగధూషణం, శ్రీ కె. మల్లికార్జునశాస్త్రి, ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ ప్రతిభా విశేషాలు ప్రసంగించారు. శ్రీ యస్. వెంకటేశ్వరరావు వందనమర్పించారు.

పోలూరు

ఊరేగింపు తిరువాత ఆటలు, పాటలు పోటీలు జరిగాయి. సబ్‌కలెక్టరు శ్రీ రఘువీరసింగ్ భార్య బహుమతులు పంచారు చంద్రశేఖర్ వందనమర్పించారు.

గుడివాడ

మారిజన బాలికావసతి గృహంలో శ్రీ నెహ్రూ జన్మదినోత్సవం జరిగింది. శ్రీ కె. సీతారామయ్య అధ్యక్షతన సభ నిర్వహించారు. శ్రీ కొలిపాటి పార్వతీశం, శ్రీమతి జయమ్మ ప్రసంగించారు. శ్రీ రామకోటయ్య వందనమర్పించారు.

కోవనూరు

శ్రీ ఎ వెంకటరెడ్డి అధ్యక్షతన సభ జరిగింది. ఆటల పోటీలు జరిగాయి శ్రీ రామకృష్ణారెడ్డి వందనమర్పించారు.

యానాం

పాఠశాల ఆవరణలో యానాం పరిపాలకుడు శ్రీ సుందరమూర్తి పతాకావిష్కరణ జరిపారు. శ్రీ వంగెట్టి సత్యనారాయణ అధ్యక్షతన సభ జరిగింది. శ్రీ యస్. యస్. శాస్త్రి, శ్రీ రెయ్యి వెంకన్న, శ్రీ బసవ సుబ్బారాయుడు ప్రసంగించారు.

తణుకు

శ్రీ చేకూరి వెంకట్రామరాజు బాలల ఆట స్థలంలో పతాకోత్సవం చేశారు. పాయంత్రం సభ జరిగింది. బాలానందసంఘం బొమ్మరిల్లు ప్రదర్శనం జరిపారు. శ్రీ ముదిగంటి జగన్నాథశాస్త్రి శ్రీ కలిదిండి సత్యనారాయణరాజు, శ్రీ హనుమర్తి వెంకట రమణమూర్తి, ప్రసంగిస్తూ బాలల పట తీసుకుంటున్న శ్రద్ధను శ్రీ నెహ్రూను అభినందించారు. నక్షత్ర హోటల్ లో గెలుపొందిన పుమారి చెరుపువాడ సుదర్శనాదేవి, ముదిగంటి సూర్యకుమారి, యస్ వెంకట్రావులకు బహుమతులు పంచారు శ్రీ కలిదిండి సత్యనారాయణరాజా వందనమర్పించారు.

నూనెపల్లి

ఆదిఆంధ్ర పాఠశాలలో శ్రీ నెహ్రూ జన్మదినోత్సవం జరిగింది. సభకు శ్రీ మురియాద చింబరప్ప అధ్యక్షతన వహించారు శ్రీ యం. రామకృష్ణారెడ్డి శ్రీ నెహ్రూ జీవిత చరిత్రను పిల్లలకు వివరించారు. శ్రీ సుబ్బయ్య శ్రీ వాసుదేవ మూర్తి వందనమర్పించారు.

కోవనూరు

శ్రీ ఎ వెంకటరెడ్డి అధ్యక్షతన సభ జరిగింది. ఆటల పోటీలు జరిగాయి శ్రీ రామకృష్ణారెడ్డి వందనమర్పించారు.

యానాం

పాఠశాల ఆవరణలో యానాం పరిపాలకుడు శ్రీ సుందరమూర్తి పతాకావిష్కరణ జరిపారు. శ్రీ వంగెట్టి సత్యనారాయణ పతాకోత్సవం జరిపారు శ్రీ మూడెడ్డ రామారావు సభకు ప్రారంభించారు. శ్రీ కూటాల రాధాకృష్ణమూర్తి, శ్రీ కాకమూరి గోపాలకృష్ణమూర్తి ప్రసంగించారు.

సూరేపల్లి

మహాత్మా గాంధీ జాతీయ ప్రాథమిక విద్యాలయంలో శ్రీ నెహ్రూ జన్మదిన సందర్భంలో సూత్రయజ్ఞం, సభ జరిగాయి

కల్లూరు

జిల్లా కలెక్టరు శ్రీ మెహిదులా అధ్యక్షతన శ్రీ నెహ్రూ జన్మదినోత్సవం జరిగింది. విన్నెలకంటి రాఘవయ్య, అప్పల ఆంజనేయులు, సుందరరాజన్, మన్నెపల్లి హనుమంతరావు గారలు మాట్లాడారు. పిల్లలు వివిధ ప్రదర్శనలు ప్రదర్శించారు. శ్రీ కళాలక్ష్మి వరపారెడ్డి బహుమతులు పంచారు.

బందరు

బాలబాలికల తికోత్సవం జిల్లా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యాన జరిగింది శ్రీమతి కె. రామచంద్రారెడ్డి అధ్యక్షతన వహించారు. శ్రీ కె వి శ్రీనివాసరావు నివేదిక చదివారు. శ్రీ చిట్టాబాల కృష్ణశాస్త్రి, మాట్లాడుతూ బాలబాలికల పంక్షేమం కార్యకలాపాలు ప్రసంగించారు శ్రీ కె రామచంద్రారెడ్డి ప్రసంగించారు శ్రీమతి వల్లభ శేషమాంబ్యాదాస్ వందనమర్పించి పెట్టారు.

ఇరికం

బాలలదినోత్సవ సభలో శ్రీ జి ఆర్ కృష్ణయ్యవాయుడు ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ పాదిస్తున్న శుభ విజయాలను వివరించారు. శ్రీ కె. మోహన్ వందన మర్పించారు.

తోట్లవల్లూరు

కాదణ్యవంత విద్యాలయంలో జరిగిన సభకు శ్రీ గన్ని వత్యనారాయణమూర్తి అధ్యక్షత వహించారు శ్రీ హీరార్జి, మాట్లాడుతూ శ్రీ నెహ్రూ శాంతిస్థాపన కృషికి జోహార్లు అర్పించారు. శ్రీమన్మథం బలరామారావు వందనమర్పించారు

పెద్దకడుబూరు

శ్రీ ఎ. వెంకటరెడ్డి పతాకోత్సవం చేశారు. శ్రీ రమణారావు అధ్యక్షతన వహించారు. పంచలు ప్రసంగించారు. శ్రీ వి. శంకరరెడ్డి బాలగ్రంథాలయానికి ప్రారంభం చేశారు. శ్రీ మాధవయ్య బహుమతులు పంచారు

గుంటూరు

హిందూ కళాశాల హైస్కూలులో శ్రీ నెహ్రూ జన్మదినం జరిగింది శ్రీ కె పైల మానుకుంటిరావు, శ్రీ కోటగిరి పుండరీకాక్షరావు, ప్రసంగించారు. విద్యార్థులకు వక్తృత్వపోటీలు జరిగాయి

విసయ్యాశ్రమం

రాంభోట్లపాలెం, కొలూరు, గ్రామాలలో పూరేగింపులు జరిగాయి ఇక్కడ సూత్రయజ్ఞం జరిగింది. శ్రీ మల్లాది వేణుగోపాలుడు అధ్యక్షతన సభ జరిగింది శ్రీ తుమ్మల దుర్గాంబ ప్రార్థన చేశారు. శ్రీ తుమ్మల బసవయ్య ప్రసంగించారు. పేద పిల్లలకు వస్త్రదానం జరిగింది. శ్రీ సుధవాసి కోటేశ్వరరావు వందనమర్పించారు.

చీరాల

శ్రీ కాపూజీ ఆశయ ప్రచార సంఘ ఆధ్వర్యాన శ్రీ చల్లా వీరరాఘవశాస్త్రి గాంధీజీ, నెహ్రూల చిత్రపటాలనలంకరించారు శ్రీ మంగళాపురపు దక్షిణామూర్తి జాతీయ పతాకం ఆవిష్కరించారు.

కడప

జిల్లా విద్యార్థి కాంగ్రెసు ఆధ్వర్యాన శ్రీ నెహ్రూ జన్మదినోత్సవం జరిగింది శ్రీ పి. బసిరెడ్డి అధ్యక్షతన వహించారు. శ్రీ వెంకటసుబ్బయ్య పద్యాలు చదివారు అధ్యక్షుడు మాట్లాడుతూ శ్రీ నెహ్రూ జీవిత విశేషాలను తెలిపారు. శ్రీ ఉమామహేశ్వరరావు, శ్రీ వి. రామిరెడ్డి, శ్రీ జాగిరెడ్డి సుబ్బారెడ్డి శ్రీ సుబ్బారాయుడు, ప్రసంగించారు శ్రీ పి. రామసుబ్బారెడ్డి వందనమర్పించారు.

తుని

ఉన్నత పాఠశాల ఆటస్థలంలో బాలబాలికలు వ్యాయామ ప్రదర్శనం చేశారు. శ్రీ కె. వి. రాఘవరావు పతాకోత్సవం జరిపారు. అవసరాల జగన్నాథరావుగారు అధ్యక్షతన వహించారు. పురమారి ఆర్. లక్ష్మీపరమమ్మ యోగ్యతా పత్రాలు పంచారు

చింతాయపాలెం

శ్రీ నెహ్రూ జన్మదినోత్సవ సభకు శ్రీ వేగంట సుబ్బారావు అధ్యక్షతన వహించారు శ్రీ కె సి. నారాయణరావు మాట్లాడారు

ఏలూరు

బాలసదనం, మహిళా శాఖ శ్రీ నెహ్రూ జన్మదినోత్సవం జరిపారు. శ్రీమతి మూర్తిబాయి దుర్గాబాయి ప్రసంగించారు. శ్రీ కేశవరావు తాయి కత్వాన కొప్పపూరేగింపు జరిగింది బహిరంగ సభకు శ్రీ యూ బ్బారి రంగయ్య అధ్యక్షత వహించారు. శ్రీ తూము వెంకటేశ్వరరావు స్వాగత మిచ్చారు. శ్రీ వి వి వరకింహారావు, శ్రీ మూగంటి భాసిరెడ్డు, శ్రీ కొప్పల సత్యనారాయణ, చిరంజీవి మదన మోహన తూలజా ప్రసంగించారు.

ఉన్నతసాంకేతిక పరిపత్తు

మద్రాసు, కాన్పూరులలో నెలకొల్పుతారు

న్యూఢిల్లీ, నవంబరు 21 పశ్చిమ జర్మనీ భారతదేశంలో నిర్మించదలచిన ఉన్నత సాంకేతిక పరిపత్తును ప్రభుత్వం కాన్పూరులోనో, మద్రాసులోనో నెలకొల్పగలదని తెలుస్తున్నది.

ఈ నిర్మాణాన్నిగురించి భారత ప్రభుత్వంతో ఆలోచించడానికి పశ్చిమ జర్మనీ నుంచి డా॥ రూపర్ వాయుకుడుగా ఒక ప్రతినిధిబృందం వచ్చింది.

నేడు ఈ ప్రతినిధిబృందం బాయుకుడు విలేకరులతో మాట్లాడుతూ, ఈపరిపత్తును నిర్మించడానికిముందు కొంతమంది భారతీయ సాంకేతికులను తీసుకుపోయి పశ్చిమ జర్మనీలో ఉన్నత సాంకేతికవిద్యలో శిక్షణ ఇస్తుంటడమనేది అవసరం వున్నదని, ఆ పరిపత్తును నెలకొల్పిన అనంతరం జర్మనీనుంచిగూడా ఇక్కడికి నిపుణులు రావలసివున్నదని చెప్పారు

మెట్రిక్ పద్ధతి కొలమానాలు

త్వరగా అమలుజరపాలని సంయుక్త సంఘం విపేదిక

న్యూఢిల్లీ, నవంబరు 21: మెట్రిక్ పద్ధతి తూకములు కొలమానాల బిల్లును వ్యాప్తైనంతి త్వరలో అచరణలో పెట్టాలని సంయుక్త పరిశీలక సంఘం తెలియజేసింది. పరిశీలక సంఘం చేసిన నూతనంగా తుల్యతల పరిశీలన శాఖామంత్రి శ్రీ కె. వి. సుబ్బయ్య సమర్పించారు.

ఈ బిల్లును పార్లమెంటు ఆమోదించిన పదిసంవత్సరాలలో అనులు జరపాలని లోక్ సభలో ప్రభుత్వం ప్రతిపాదించినప్పటి బిల్లులో ఉంది. పరిశీలక సంఘం ఈకాలవ్యవధిని తగ్గించలేదు కానీ వ్యాప్తైనంతి త్వరలో అనులు జరపాలని మాత్రం సూచించింది

మూకలకొలతి ప్రమాణాలకు అంతర్జాతీయ పేర్లే ఉంచాలా, లేక దేశీయ పేర్లువాడాలా అనే విషయం మీద అంతర్జాతీయ పదజాలాన్నే వాడాలని సంఘం సూచించింది

పక్కార్ నగర్ చక్కెర ఫ్యాక్టరీ

తొలగించిన 200 మందికి తిరిగి పని

హైదరాబాదు, నవంబరు 21: పని జరగా ఉన్న రోజులలో మాత్రమే ఉద్యోగాలు ఇచ్చే 200 మంది పని వారిని పక్కార్ నగర్ చక్కెర ఫ్యాక్టరీ యాజమాన్యం ఇటీవల తొలగించారు. వారందరినీ మళ్ళీ పనిలోకి తీసుకోవాలని నిర్ణయించామని ఆ ఫ్యాక్టరీ పాలక వర్గం ప్రతినిధులలో ఒకరు చెప్పారు వీరందరికీ మళ్ళీ పనులను ఇప్పించేందుకు కార్మిక మంత్రి సంజీవరెడ్డి ఈ నెల 25 వ తేదీన ఫ్యాక్టరీ వద్ద ధర్నా చేయనున్నట్టు ఆంధ్ర కార్మిక సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. వి. రావు 16 రోజులుగా ప్రాయోపవేశం చేస్తున్నారు.

హైకోర్టు గ్రంథాలయంలో ప్రమాదం

ఒక న్యాయవాదికి గాయాలు

హైదరాబాదు, నవంబరు 21: న్యాయవాది శ్రీ పతాక్ రమణ హైకోర్టు గ్రంథాలయంలో కూర్చుని ఇద్దరు మిత్రులతో మాట్లాడుతుండగా హైకోర్టు భవనం పైకప్పునుంచి పెద్ద (ప్లాస్టర్) పెచ్చు రాలింది శ్రీ రమణతో మాట్లాడుతున్న వారిలో హైదరాబాదు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు శ్రీ విద్యాసాగర్ కూడా ఉన్నారు. వారిద్దరికీ దెబ్బలేమీ తగలలేదు. కాని, శ్రీ పతాక్ కు పెద్ద గాయమే తగిలింది, అయన స్పృహతప్పి పడిపోయినారు. దగ్గరలో నే ఉన్న ఆర్థోపెడిక్ జనరల్ గదిలోకి శ్రీ పతాక్ ను తీసుకు వెళ్ళారు. కడుభుజం మీద పెద్ద పెచ్చు పడినందున అతి కొంత మేరకు గాయం తగిలింది స్పృహ వచ్చిన తరువాత ఆయనను ఇంటికి తీసుకు వెళ్ళారు. ఇవాళ్ల గ్రంథాలయాన్ని మూసివేశారు ఈ సంఘటన కారణంగా మొత్తం హైకోర్టు భవనమంతటినీ ఒకసారి పరిశీలించడం అవసరమైంది.

మంత్రుల కార్యక్రమం

హైదరాబాదు, నవం 21: విద్యాశాఖామంత్రి శ్రీ ఎస్. వి పి పట్టాభిరామారావు యివాళ అనంతపురం వెళ్ళారు 24 వ ఇక్కడికి తిరిగి వస్తారు.

సాంఘిక పరిపాలనాశాఖామంత్రి శ్రీ కొమ్ము బ్రహ్మానందరెడ్డి ఈ నెల 25 వ ఒంగోలు బయలుదేరి ఒంగోలులో సెంట్రల్ బ్యాంకు శాఖను 26 వ ప్రారంభోత్సవం చేస్తారు. ఆ తరువాత దీరాల పరిసరాలలో వరదబల్ల పనుపడిన ప్రాంతాలను చూచి ఇక్కడికి తిరిగి వస్తారు

రాష్ట్ర వార్తలు

నిడదవోలు

పనకాల పంక్షన్ భవనంలో జరిగిన పట్టాభిషేకోత్సవాలను పురస్కరించుకుని ఇటీవల శ్రీ అల్లూరి బాపన్న పతాకోత్సవం జరిపారు శ్రీయుతులు ఎస్. సూర్యనారాయణమూర్తి, షేక్ ఇమామ్ డి. కృష్ణారావు ప్రభృతులు పనకాల రోడ్యోగాన్ని అభివృద్ధి పరచవలసిన అవసరాన్ని గుర్తించారు

తొర్రేడు

శ్రీ కొటాబత్యాంధ్ర విద్యాలయంలో 17 వ పంచాయితీ వార్షికోత్సవం జరిగింది. శ్రీ గన్ని సత్యనారాయణమూర్తి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో వ్యవసాయశాఖ శ్రీ హీరార్జి లజపతి రాయ్ పల్లిపక్షపాత స్వాతంత్ర్య పోరాటాన్ని వివరించారు శ్రీ మణ్యం వర సీతారామరావు వందన సమర్పణం చేశారు

మారుటేరు

వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో 18 వ తేదీ ప్రాంతీయ వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీమంధాపామయ్య అధ్యక్షతన రైతు జయోత్సవం జరిగింది శ్రీ కృష్ణా జానుదుద్రరావు పశుపోషణ స్వాగతం చెప్పారు. జిల్లా వ్యవసాయ శాఖోద్యోగి శ్రీ వి. వి. జగన్నాథం జపాన్ పరిశోధన, ఎరువుల వాడకం మొదలైన వ్యవసాయ పద్ధతులనుగురించి ప్రసంగించారు. రైతు సంఘ కార్యదర్శి శ్రీ అజ్జరపు సుబ్బారావు తాము నిర్వహించిన కార్యక్రమాలను వివరించారు.

సింగడాం

గ్రామంలోని ప్రముఖులూ, విద్యార్థులూ 18 వ తేదీ శ్రీ కపిల జాతీయ గ్రంథాలయ సమీపంలో సమావేశమై రోడ్డు భాగం చేపట్టవలసిన పిటిషన్ పై సంతకాలు చేశారు. వీరంతా ఇదే మాదిరిగా సమావేశించి ప్రతి ఆదివారం గ్రామాలు వివరం అడిగి ఉపయోగపడే పనులు నిర్వహించేందుకు తీర్మానించుకున్నారు. రోడ్డును భాగవేసినవారిలో స్త్రీలుకూడా ఉన్నారు.

మార్కాపురం

ఇటీవల ఉన్నత పాఠశాల పూర్వవిద్యార్థి సంఘానికి శ్రీ వాకాటి వెంకట కృష్ణమూర్తి ప్రారంభోత్సవం జరిపారు సభకు ప్రధానోపాధ్యాయుడు శ్రీ జి. శ్రీ రామయ్య అధ్యక్షత వహించారు శ్రీయుతులు టి రామకృష్ణశాస్త్రి, ఓ. వి. రమణయ్య, కె ఆశీర్వాదం ప్రసంగించారు.

చిట్యాల

కొత్తూరు, పోటవరం తాలూకాల పీడవిద్యార్థుల సహాయ సంఘం యాజమాన్యాన ఇటీవల బాలల దినోత్సవం జరిగింది శ్రీ తాటిపర్తి వెంకటరత్నం మాట్లాడుతూ బాలబాలికలు విద్యలో మత్సరంగా మెలిసి ఉత్తమ పౌరులుగా తయారవ్వాలని సలహా చెప్పారు.

అనిపాబాద్

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇటీవల శ్రీ సురేంద్రమోహనరావు అధ్యక్షతన బాలల దినోత్సవం జరిగింది. శ్రీయుతులు అవధూత రాధాకృష్ణ, కృపాకరన్, కొండపల్లి అంజనేయులు, రామనారాయణ, డాక్టరు సుబ్బారావు, మధుసూధనరెడ్డి మాట్లాడారు. శ్రీ అబ్దుల్ గని వందన సమర్పణం చేశారు.

నగరి

రిక్రియేషన్ క్లబ్బు వార్షికోత్సవం, ప్రధాని జన్మదినోత్సవం ఒకేరోజున జరిగాయి క్లబ్బు ఆవరణలో ఆటల పోటీలు నిర్వహించారు. గెలిచినవారికి శ్రీ జి రెడ్డి బహుమతులు పంచి పెట్టారు. శ్రీ నారాయణరావు వందన సమర్పణం చేశారు.

ఒంగోలు

శ్రీ ఎ. ఎం సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగిన సభలో న్యాయవాది శ్రీ ముట్టా హరినారాయణశెట్టి మృతికి విచారం వెల్లడించారు. శ్రీయుతులు డి రాఘవరావు, పి. వి. యస్. శాస్త్రి, పి. రవివర్మ, జి. రాఘవాచార్య ప్రసంగించారు.

కాకినాడ

పి. ఆర్ ప్రభుత్వ కళాశాల వాణిజ్య సంఘం ఆధ్వర్యాన "జాతీయ సాహిత్యాలు" అనే విషయంపై శ్రీ జెన్నన్ ప్రసంగించారు. శ్రీ ఎ వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు సభికులకు శ్రీ పి వి సీతారామరావు స్వాగతం చెప్పారు. శ్రీ కామా శ



Kirloskar

చెరకు గానుగలు

విద్యుచ్ఛక్తి శక్తి ఎడతో 1 గంటకు 300 నుండి 6000 పౌండుల వరకు చెరకు ఆడగలదు

కటిపడైన నిర్మాణమువలన నష్టము కంటే గాను పిల్లన్నింటి అధికంగా పనిచేయుట తేరుగాంచినది ? పైలలో దొరకు విద్యుచ్ఛక్తి సహాయముతో నడుచు సమూలాలు 4, ఎడ్ల సహాయముతో నడుచు సమూలాలు 8

కిర్లాస్కర్ బ్రదర్స్ లిమిటెడ్ కిర్లాస్కర్ వాడి దక్షిణ మహారాష్ట్రలు

ది ఈస్ట్రన్ షిప్పింగ్ కార్పొరేషన్ లిమిటెడ్,
మద్రాసు - నాగపట్నం స్టీమర్లు



T S S "స్టేట్ ఆఫ్ మద్రాస్"

11-12 56 మద్రాసునుండి
12-12 56 నాగపట్నంనుండి } బయలుదేరును

అవసరమైన ప్రయాణ పత్రములు పొంది, ప్రయాణము చేయదలచిన ప్రయాణీకులు టిక్కెట్లకు, ఏజెంట్లతో సంప్రదించండి. బుక్ ప్రయాణీకులు వెంటనే ప్రయాణపు చార్జీ చెల్లించిన, మందుగా టిక్కెట్లు లభించును యితర వివరములకు క్రిందవారిని కలుసుకోండి.

ఏజెంట్లు: కే. పి. పి. షేక్ మహమ్మద్ రావుతర్ & కంపెనీ,
41, లింగిచెట్టివీధి, మద్రాసు-1 | పండకశాల, నాగపట్నం
ఫోన్ : నెం 4973/8. | ఫోన్ : నెం 72
తంతి : "EASTSHIPCO" | తంతి : "EASTSHIPCO"

విరేచనము క్రమంగా లేనప్పుడు

లాక్సిల్

వాడండి

చాకలేట్ మాదిరి చక్కగా రుచిగా ఉండు పేది ఔషధము

బెంగాల్ కెమికల్ కలకత్తా బొంబాయి-కాన్పూర్

మద్రాసు స్టేట్‌కు డిస్ట్రిబ్యూటర్లు
M/S ఆర్ ఎల్ గౌండర్ & కో, 59, బందర్ వీధి, మద్రాసు.
ఆంధ్ర స్టేట్‌కు డిస్ట్రిబ్యూటర్లు M/S సత్యనారాయణ ఫార్మసీ, కుమ్మరివీధి, విజయవాడ-1, & విజయనగరం



అయితే అందులో ఒక్కటి

పారమైట్

నమ్మకమైన కేబిల్

ఇండియాలో పెద్ద కేబిల్ తయారీ సంస్థ 1920 లో స్థాపింపబడింది.

ICC

ఇండియన్ కేబిల్ కంపెని లిమిటెడ్
వెలువ కంపెనీకి ఇండియాలో ఎజెంట్లు
బ్రిటిష్ ఇన్సులేటెడ్ క్యాలెండర్స్ కేబిల్స్ లిమిటెడ్
హెడ్ ఆఫీసు : 9 హేస్టింగ్స్ స్ట్రీట్ కలకత్తా ఫ్యాక్టరీ తారానగర్
బ్రాంచీలు : అహ్మదాబాద్ అంబాలా బెంగుళూరు, బొంబాయి కోయంబత్తూర్ జంషెడ్‌పూర్, కాన్పూర్, మద్రాసు, నాగపూర్ న్యూఢిల్లీ, సికింద్రాబాద్

తెలంగాణాలోని స్థానిక సంస్థలు

ఇన్‌స్పెక్టరు జనరల్ అజ్మాషీకి ఏర్పాటు

హైదరాబాదు, నవంబరు 21: "తెలంగాణాలోని స్థానిక సంస్థల పైన పురపాలక సంఘాలపైన స్థానిక సంస్థల ఇన్‌స్పెక్టర్ జనరల్‌కు ప్రస్తుతం అధికారం లేదు తెలంగాణాలోని స్థానిక సంస్థలన్నీ స్వపరిపాలనాశాఖ ప్రత్యేక అజమాయిషీలో ఉన్నాయి ఈ పరిస్థితిని గూర్చి తెలంగాణాలోని స్థానిక సంస్థలపై పూర్తి స్థానిక సంస్థల ఇన్‌స్పెక్టర్ జనరల్ తన అజమాయిషీ నిర్వహించడానికి కావలసిన అధికారాలను ఆయనకు ఇవ్వడానికి వీలుగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది" అని స్థానిక పరిపాలనాశాఖ మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి చెప్పారు

స్థానిక సంస్థల పురోగతిని వ్యవహారం గురించి స్థానిక పరిపాలనాశాఖ కార్యదర్శితో స్థానిక సంస్థల ఇన్‌స్పెక్టర్ జనరల్ మంత్రి విన్న చర్చించారు ఈ రెండు ప్రాంతాలూ కలిసి ఒకే రకం స్థానిక సంస్థలను రూపొందించే సంగతి ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

స్థానిక సంస్థల ఇన్‌స్పెక్టరు జనరల్ కార్యాలయాన్ని కర్నూలుకు మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యాలయంతో ప్రజలకు ఎక్కువ సంబంధం ఉంటుంది. కనుక కార్యాలయాలకు భవనాలు, ఉద్యోగులకు తగినంత వసతి దొరికితే ఈ కార్యాలయాన్ని ఇక్కడికి తీసుకొనిపోవాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు తెలుస్తున్నది.

తెలంగాణాలో 30 స్థానాలకు పోటీ

పి యస్. పి. సహాయ కార్యదర్శి సూచన

హైదరాబాదు, నవం 21: ఎన్నికలలో ప్రజాసోషలిస్టుపార్టీ మరి ఏ ఇతర పక్షంతోనూ ఒప్పందాలు చేసుకోక కొన్ని స్థానాలతో ప్రత్యేక నందర్భాలలో కొన్ని పద్దు కాట్లు చేసుకుంటుంది అని భారత ప్రజాసోషలిస్టుపార్టీ సహాయ కార్యదర్శి శ్రీ ఎమ్ భాసిన్ చెప్పారు. ఇంకా ఇట్లా అన్నారు: "భారత ప్రజాసోషలిస్టుపార్టీ సమావేశం ఈ నెల 25 నుంచి 28 వరకూ బెంగుళూరులో జరుగుతుంది "ఏ రాష్ట్రంలో ఏ విధంగా ప్రజాసోషలిస్టుపార్టీ పద్దు కాట్లు చేసుకోవలసిందీ అప్పుడే నిర్ణయమవుతుంది కొచ్చిన్ ఎలక్షనులలో 500 నుంచి పార్టీ పక్షులున్న స్థానాలకు అభ్యర్థులను ఎన్నికలకు నిలబెట్టాలని ప్రజాసోషలిస్టుపార్టీ సంకల్పం. తెలంగాణా ప్రాంతంనుంచి మా పార్టీ తరఫున 20 నుంచి అభ్యర్థులను నిలబెట్టవచ్చు మరో పదిమందినికూడా నిలబెట్టడానికి ప్రయత్నం జరుగుతుంది. లోక్ సభకు కనీసం నలుగురు అభ్యర్థులనయినా తెలంగాణా నుంచి నిలబెడతాము."

"హంగరీ, పోలండులలో జరిగిన దురాక్రమణను మా పార్టీ ఖండించింది ఈ దేశపు నుంచి సైన్యాలు వెనక్కు రావాలి. హంగరీనుంచి కూడా విదేశీ సైన్యాలు వైదొలగాలని మా పార్టీ అంటున్నది. ఈ సమస్యపై భారత ప్రభుత్వ విధానం సమంజసంగా లేదు."

పొగాకు వాణిజ్యంలో అనర్థాలు

హైదరాబాదు, నవంబరు 20: పొగాకు వ్యాపారస్థుల ఇబ్బందులనూ, పొగాకు విక్రయంపన్ను వల్ల వస్తున్న అనర్థాలనూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డికీ, ఆర్థికమంత్రి శ్రీ కోటా వెంకటరావుకూ ఒకరాయబారవర్గం నిన్న వివరించారు. శ్రీయుతులు పేడూరి జగన్నాథేశ్వరరావు, ఎ. ఎస్. కృష్ణా, ఇంకా కొందరూ ఈ రాయబారవర్గంలో పాల్గొన్నారు

విజ్ఞప్తిలో ఇటా ఉన్నది "పొగాకు పై పన్నులను రద్దుచేయకపోతే వాణిజ్యం క్షీణిస్తుంది కార్మికులలో నిరుద్యోగం ఎక్కువవుతుంది. 1951 నుంచీ ఆంధ్ర నుంచి పొగాకు ఎగుమతులు క్రమంగా తగ్గిపోయినాయి. గత పదిసంవత్సరాలలో గ్రామీణుల జీవిత విధానం విపరీతంగా పెరిగిపోయింది. ఇప్పుడు దానిని తగ్గించే అవకాశమేమీ లేదు కనుక పొగాకుపన్ను ఇప్పటికంటే చౌకగా అమ్మడానికి వీలులేదు. 2500 పౌండ్ల మొదటిరకం పొగాకూ, పలుదేశాలకు పౌండ్ల మధ్యరకం పొగాకూ, 80 లక్షల పౌండ్ల తిక్కు రకం పొగాకూ మా సంఘంవద్ద నిలవఉన్నది ఈ నిలవలను విడుదలచేయడం మా సంఘంవల్ల సాధ్యం కావడంలేదు కొనగోలు ఎన్నను సడలించి చౌకధరకు రైతులు పొగాకును అమ్మే వీలు కలిగించడం అవసరం"

"పొగాకుపై మరి ఏ దేశంలోనూ ప్రత్యేక పన్నులు గానీ, పరోక్ష పన్నులుగానీ లేవు పైగా పొగాకు వాణిజ్యాన్ని ప్రోత్సహించేందుకు చాలా దేశాలలో రకరకాల సహాయం చేస్తున్నారు మన దేశంలోకూడా పొగాకు వాణిజ్యాన్ని అదేవిధంగా ప్రోత్సహించాలి పొగాకుపై విధించిన కొనుగోలుపన్ను ఎగుమతులపై పరోక్ష సుంకంగా పరిణమించింది."

ఉద్యోగులకు గృహ నిర్మాణం

జరిగిన ఏర్పాట్లపై పరిశీలన

పని త్వరగా జరిపించాలని ప్రధాన కార్యదర్శికి ఆదేశం

హైదరాబాదు నవంబరు 21: కర్నూలు తదితర ప్రాంతాలలో ఇళ్ళు కట్టివిచ్చిన ప్రభుత్వోద్యోగుల నివాసగృహాల నిర్మాణానికి నిర్ణయించిన పథకాలను, భవనాలను ప్రధాన ఇంజనీరు, హైదరాబాదు కలెక్టరూ తదితర అధికారులు వెంటరా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ పుల్లారెడ్డి శేషు చూస్తారని ఒక అధికారి చెప్పారు

ప్రభుత్వోద్యోగుల నివాసగృహాల నిర్మాణం సందర్భంలో ఇంతవరకూ జరిగిన ఏర్పాట్లను నిన్న జరిగిన ఉన్నతాధికారుల సమావేశంలో పరిశీలించారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి రోడ్లు భవనాలశాఖ మంత్రి శ్రీ ఎమ్ నరసింగరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ పుల్లారెడ్డి, భవనాలశాఖ ప్రధాన ఇంజనీరు సమావేశంలో పాల్గొన్నారు.

ప్రభుత్వోద్యోగుల నివాసగృహాల నిర్మాణానికి తగిన స్థలాలను నిర్ణయించలేదనీ, ప్రభుత్వం ఇంతవరకూ అయిదులక్షల భవనాల కార్యక్రమం పంపిణీ చేయలేదనీ తేలిందని ఒక అధికారి చెప్పారు.

సహకారసంఘాలు స్వయంగా రూపొందించి ప్రభుత్వోద్యోగుల నివాసగృహాల నిర్మాణానికి తగిన స్థలాలను నిర్ణయించి పథకాలు త్వరగా పంపిస్తే ఇళ్ళు నిర్మించేటట్టు మరి త్వరగా జరిపించవలసిందిగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నిన్నటి ఉన్నతాధికారుల సమావేశం సలహా ఇచ్చింది.

భద్రాచల దేవాలయం మరమ్మతులు

త్వరగా ఖర్చు చేయండని మంత్రి సలహా

హైదరాబాదు, నవం 21: భద్రాచల దేవాలయానికి జరగవలసిన మరమ్మతుల పంగతి దేవాదాయశాఖ డైరెక్టరు శ్రీ త్రియంబకరావుతో మంత్రి శ్రీ సి. సంజీవయ్య చర్చించారు. భద్రాచల దేవాలయం మరమ్మతులకు రు 25 వేలు మంజూరయింది. పనులన్నీ, త్వరగా ఈ డబ్బు వెచ్చించడం అవసరమని మంత్రి వివరించినట్టు తెలిసింది.

"శ్రీశైలం దేవాలయ సముద్దరణకు నియమించిన సలహా సంఘాన్ని త్వరగా సమావేశ పరచాలి. ఆ సంఘం నిర్ణయాలను త్వరగా అమలుచేసే ఏర్పాట్లు చేస్తాం" అని మంత్రి సంజీవయ్య చెప్పారు.

రచనలకు బంధాలు పనికిరావు

కాళోజీ విజ్ఞప్తి

హైదరాబాదు, నవంబర్ 21: "ఫలానా విధంగా వ్రాయవలసిందిగా రచయితలకు బంధాలను ఏర్పాటుచేయడం మంచిదికాదు." అని ఈ నెల 18 న జరిగిన రచయితల సభలో శ్రీ కాళోజీ నారాయణరావు అన్నారు.

సభాధ్యక్షులు శ్రీ త్రిపురనేని గోపీచంద్ ఇట్లా అన్నారు:

"దేశంలో సిద్ధాంత స్థబ్దత ఏర్పడింది. దీనిని తొలగించేందుకు రచయితలు ఒక కార్యక్రమాన్ని రూపొందించి, ఇతో ధికంగా కృషి చెయ్యాలి". భారతీయసంస్కృతి విశిష్టతను గమనించి రచనలు సాగించాలి."

శ్రీ కాళోజీ నారాయణరావు మాట్లాడుతూ తమ తమ అభిప్రాయాలను ఒట్టి రచయితలు రాణకు పంపారని అన్నారు. రచయితలలో నిస్తబ్దత లేదని వివరించారు.

శ్రీయుతులు రావూరి భరద్వాజ, సురమౌళి భాగి నారాయణమూర్తి, రచయితలకు సహాయ పడే సంఘం అవసరమని చెప్పారు.

లోకం గుర్తించే పద్ధతిని రచనలను వ్రాయాలని శ్రీ కుందుర్తి ఆంజనేయశాస్త్రి అన్నారు. శ్రీ కాళోజీ గంగాధర్ బందిని సమర్పణచేశారు.

రాజధానిలో క్రీడాస్థలం

50 లక్షలతో నిర్మించాలని ప్రభుత్వ ఆలోచన

హైదరాబాదు, నవంబరు 21: పత్తేపైదానంలో రు 50 లక్షలు చేసే (స్టేడియం) క్రీడారంగస్థలం, నికింద రాబాదులో రు 10 లక్షలు చేసే క్రీడారంగస్థలమూ నిర్మించేపంగతి ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఇందుకు అయ్యే ఖర్చులో మూడింట రెండువంతులు కేంద్రప్రభుత్వం ఇస్తుందట. నికిందరాబాదులో ఫుట్‌బాల్ హాకీ ఆటలకు హైదరాబాదులో క్రికెట్ తదితర ఆటలకూ ఏర్పాటు చేస్తారట.

హైదరాబాదులో మొదట రు 30 లక్షలు ఇందుకు ఖర్చుచేసే పథకాన్ని ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

చేనేత పరిశ్రమ ఉత్పత్తులు

చిక్కులు కలుగకుండా చూస్తానని మంత్రి హామీ

హైదరాబాదు, నవంబరు 20 భారత ప్రభుత్వం అమోదించిన పవర్లూమ్ పరిశ్రమ అగుపు ఉత్పత్తులను (చేనేత వస్త్రాల ఉత్పత్తి) రాష్ట్రంలో అమలు జరిపే విషయమై చేనేత పరిశ్రమ ప్రతినిధులతో ప్రభుత్వం త్వరలో సమాలోచనలు జరుపుతుందని తెలిపింది

ఆంధ్రరాష్ట్ర చేనేత కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రకాశంపోటయ్యతో పరిశ్రమల మంత్రి శ్రీ బలూరి బసవరాజు సంప్రదించారు. పైన వివరించిన ఉత్పత్తులలోని లోటుపాటు పంపిణీచేసిన విభాగాన్ని తొలగించి, చేనేత పారిశ్రామికులకు అవసరపడి చిక్కులు కలుగకుండా చూస్తానని మంత్రి హామీ ఇచ్చారని తెలుస్తున్నది

శ్రీశైల దేవాలయ సముద్ధరణ

విరాళాలకు మంత్రి విజ్ఞప్తి

హైదరాబాదు, నవం 21: "శ్రీశైల దేవాలయాన్ని బాగు చేయడానికి విరివిగా విరాళాలు ఇవ్వవలసిందిగా ఉదారులందరినీ హృదయపూర్వకంగా అర్థిస్తున్నాను. యాత్రికుల సౌకర్యాలూ ప్రస్తుతానికి ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటయిన శ్రీశైల మల్లికార్జునస్వామి దేవాలయాన్ని సముద్ధరించడం భారతీయులందరి కర్తవ్యమూను. ఇది పూర్తి అయ్యేవరకూ ఆంధ్రులు విశ్రమించరాదు," అని 'ఆంధ్ర పత్రిక' ద్వారా దేవాదాయ శాఖ మంత్రి శ్రీ సంజీవయ్య ఒక విజ్ఞప్తి చేస్తున్నారు.

ఈ కార్యక్రమం పంగతీ, జరిపించవలసిన వ్యవహారం విషయమూ శ్రీశైల దేవాలయ సముద్ధరణ సంఘం కార్యదర్శి శ్రీ కేంద్ర వెంకటరెడ్డి మంత్రితో చేడు మాట్లాడారు.

మంత్రి సంజీవయ్య ఇట్లా చెప్పారు: "శ్రీశైలమూ, భద్రాచలమూ చాలా ప్రధానమైన దేవస్థానాలు. శ్రీ శైల దేవాలయానికి విరాళాలను సేకరించేందుకు ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించారు. అనేక కారణాలవల్ల ఆ సంఘం ఇంతవరకూ తగినంత పనిచేయలేక పోయింది. త్వరలో ఆ సంఘాన్ని సమావేశపరచి, విరాళాల సమీకరణ సమర్థవంతంగా జరిపించాలని నా సంకల్పం. విరాళాలను శ్రీశైల దేవాలయ సముద్ధరణ సంఘం కార్యదర్శి శ్రీ కేంద్ర వెంకటరెడ్డి పేర కర్నూలుకు పంపించాలి. కేంద్ర ప్రభుత్వ సహాయం కూడా ఈ కార్యక్రమానికి లభింపచేసే విషయమై కేంద్ర విద్యామంత్రి మౌలానా ఆజాద్‌తో మాట్లాడామనీ, మైసూరు మహారాజ సహాయం కూడా తీసుకుంటామనీ, మైసూరు ప్రజల విరాళాలను సేకరిస్తామనీ ఈ సలహా సంఘసభ్యులలో ఒకరైన మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప అనడం చాలా సంతోషం. చాతుర్మాసదీక్ష ముగిసింది కనుక ఈ విషయమై ఈ సంఘం అధ్యక్షుడు శ్రీ సూర్య నీహాసరాధిపతి కూడా తగు శ్రద్ధ వహిస్తారని ఆశిస్తున్నాను"

"భద్రాచల దేవాలయం మరమ్మతులకు హైదరాబాదు ప్రభుత్వంలో గడ మంజూరుచేసిన రు 25 వేలు అందుకు త్వరలో వచ్చించే విషయమై కృషిచేస్తాను, హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలలోని దేవాలయాల వ్యవహారాన్ని పరిశీలిస్తున్నాను. వాటి నిర్వహణ ఇంకా బాగుపడేందుకు కొన్ని సలహాలు కృషి చేస్తాను. తెలంగాణాలో 24,587 హిందూ మత సంస్థలూ, 7,274 ముస్లిమ్ మత సంస్థలూ ఉన్నాయి. మొత్తం 81,861 మత సంస్థలున్నాయి. వీటి ఆదాయవ్యయాలను తనిఖీ చేసి, దేవాదాయ ధర్మాదాయాల వ్యయం కట్టుదిట్టంగా జరిగేటట్టు ప్రభుత్వం జాగ్రత్త వహిస్తుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కార్యక్రమాలన్నింటిలోనూ జీర్ణదేవాలయాల సముద్ధరణ ముందు జరగవలసిన పనియాత్రికులకు ఇతో ధిక సౌకర్యాలూ, ప్రాథమిక విద్యలకు ప్రోత్సాహం ఇచ్చే పనీ తరవాతి జరుగుతాయి. ఈ పనులలో సహకరించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి"

10 వైద్యుల కొక నీరా సంఘం

గీత పనివారల సంఘం వినతి

బందరు, నవంబరు 16: ఆంధ్ర గీత పనివారల సంఘం కార్యవర్గం పెద్ద శ్రీ అంకం వెంకటపతి అధ్యక్షతన సమావేశమై తాటిచెట్లు సంఘాల పునరుద్ధరణ వుత్పత్తులను వెంటనే అమలు జరపాలని, రాష్ట్రంలో వున్న పాటిని నీరా సంఘాలుగా మార్చాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

నీరా సంఘాలు స్థాపించని చోట్ల కనీసం 10 మైళ్ళ ప్రాంతాని, కొత్తటయినా సెలకొల్పాలని, జిల్లా సంఘాలను సహకారశాఖ అధికారులు సంప్రతిస్తూ వుండాలని కోరారు. రాష్ట్ర మంత్రికి ఒక గీతపనివారల సలహా సంఘాన్ని స్థాపించాలని సూచించారు. ప్రదేశ్ గీతపనివారల సహాయపథకం ప్రతి నిధులను జిల్లాలవారీగా సంఖ్య నిర్ణయించారు.

రాష్ట్రంలో బియ్యం నిల్వల కొరత

కేంద్రాన్ని అర్థించామని మంత్రి వెల్లడి

హైదరాబాదు, నవంబరు 21: రాష్ట్రంలో బియ్యం నిల్వలు స్వల్పంగా వున్నాయనీ, తగినన్ని బియ్యం, ఇతర ఆహార ధాన్యాలు సంపలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరామని వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి నేడు విలేఖరులకు తెలియచేశారు. ఇవి అందగానే ధరలు ఎక్కువగావున్న ప్రాంతాలలో ఎక్కువ చౌకదుకాణాలు నెలకొల్పి నిలవుతుందని చెప్పారు. ఇంకా యిలా వివరించారు

ఇదివరకు ఆంధ్ర ప్రాంతంలో 6 లక్షల టన్నుల బియ్యం వున్నది. తెలంగాణా ఆహారోత్పత్తిలో దాదాపు స్వయం సమృద్ధి సాధించి వున్నది. ప్రస్తుతం పంటలపరిస్థితిపరించి అప్పుడే చెప్పలేం. కోతలు ప్రారంభమైనాయి కాబట్టి అక్కడ ఆహారధాన్యాల సరఫరా పరిస్థితి కుదుటబడాలి"

"ప్రజలలో కొందరు హ్యాస్తిపయోగ జనాలు కొంతమంది లేదీస్తున్న భయాందోళన మూలంగానే ధరలు పెరుగుతున్నాయి. ఇది కృత్రిమం ఇటీవలి తుపాను మూలంగా పంటలు దెబ్బతిన్నాయని అనుకోను. ఒక వేళ కష్టం కలిగినా చాలా కొద్దిగానూ త్రిమే"

"హైదరాబాదులో కేంద్రనిల్వలు పుష్కలంగా వున్నాయి వీటిని ప్రజలకు అందించవలసినదని రాష్ట్ర ప్రభుత్వం కోరాని"

నిన్న వ్యవసాయశాఖ కార్యదర్శి, పౌరసరఫరాల డైరెక్టరుతోను, వ్యవసాయమంత్రి నగరంలోను రాష్ట్రంలోను ఆహార పరిస్థితిని చర్చించారు.

చౌక దుకాణదారులు ఆహార ధాన్యాల ధరలు, అని ప్రజలకప్పగు లభించేదీ, కొందరు అక్రమ విక్రయాలు స్పష్టంగా విక్రయశాలబద్ధ తెలియచేయాలన్న సూచనకు మంత్రి అమోదించారు.

స్కూల్ ఫైనల్‌కు వయస్సు నిబంధన రద్దు

విద్యామంత్రి ప్రకటన

హైదరాబాదు, నవంబరు 21: 'పదిహేను సంవత్సరాల వయస్సు నిష్పత్తి కాని స్కూల్ ఫైనల్ పబ్లిక్ పరీక్షకు విద్యార్థులు హాజరు కావాలని కిందటి సంవత్సరం జారీ చేసిన ఉత్తరువును ప్రభుత్వం ఇప్పుడు రద్దు చేసింది విద్యాశాఖ డైరెక్టరు నిర్ణయాల ప్రకారం అంతకు పూర్వం అమలులోఉన్న నిబంధనలే అమలులోకి రాగలవు.' అని విద్యాశాఖ మంత్రి శ్రీ ఎస్. బి. పట్టాభిరామారావు చెప్పారు. ఇందుకు అవసరమైన ఉత్తరువులను జారీ చేశారు.

మంత్రి ఇంకా ఇట్లా చెప్పారు 'ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలోని ప్రస్తుత విద్యాసంస్థలను పరిశీలిస్తున్నాం ఈ రెండు ప్రాంతాలలో అమలులో ఉన్న పాఠ్యక్రమం, బోధనా పద్ధతులను పర్యవేక్షణచేసి ఒకేమాదిరి పద్ధతులు అమలుజరిగే ఏర్పాట్లు క్రమంగా చేయవలసి ఉన్నది. రాజధాని ఇక్కడ ఏర్పాటయిందున ఇక్కడికి బదిలీ అయి వచ్చిన ఉద్యోగుల పిల్లలకు తగిన విద్యాసౌకర్యాలు ఏర్పాటు చేయవలసిందిగా ఉత్తరువులు జారీ చేశాం. ఉపాధ్యాయుల స్థితిగతులను కూడా చేపే విషయం కూడా ఆలోచిస్తాం. అల్పసంఖ్యాకవర్గాల పిల్లలకు అవసరమైన విద్యాసౌకర్యాలను ఏర్పాటు చేయిస్తాం."

"ఇంజనీరింగు కళాశాలలూ, పాలిటెక్నిక్ శిక్షణ కేంద్రాలూ, పారిశ్రామిక విద్యా, సహాయ డైరెక్టరు శ్రీ మూర్తి ఆజమాయిషీలో ఉంటాయి వైద్యకళాశాలలూ, వ్యవసాయ కళాశాలలూ, పశువైద్య కళాశాలల అజమాయిషీ వ్యవహారాలు ఆయా శాఖల ప్రధానోద్యోగుల పర్యవేక్షణలో ఉంటాయి దీన్ను వీలుమంటే విద్యార్థి వృద్ధి సౌకర్యాలను ఇంకా ఎక్కువ చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంది."

శిశువు కోసం తల్లుల వివాదం

రాజకోట, నవంబరు 20 జామ్‌నగర్ ఆస్పత్రిలో ఒకే రోజున ప్రసవించిన ఇద్దరు స్త్రీలు బ్రతికిన ఒక్క శిశువు నాదంటే నాదనుకుని వివాదపడినందువల్ల ఆస్పత్రి అధికారులకు పెద్ద చిక్కు ఏర్పడింది

వీరిద్దరూ 15 వ తేదీన ఆడ శిశువులను ప్రసవించారు. శిశువు లిద్దరూ తల్లులకు నెలలు నిండకమునుపే జన్మించినవారైనందువల్ల ఆస్పత్రి ఉద్యోగులు విడిగా గాజు పెట్టెలలో ఉంచవలసి వచ్చింది వీరిలో ఒక శిశువు గత ఆదివారంనాడు మరణించింది. ఈ విషయం శిశువు తల్లికి తెలియపరచి శవాన్ని ఆమె చుట్టాలకు ఒప్పగించారు. ఇంతలోకే కొన్ని గంటల తరువాత మరో నర్సు వచ్చి బ్రతికిన బిడ్డ ఆమెదేనని చెప్పింది. ఈ సంగతి విని రెండో స్త్రీ బ్రతికిన శిశువు తనదేనని వాదించింది.

తల్లు లిద్దరూ ఒకరిని ఒకరు దూషించుకోవటం జరిగి కొట్టుకోవటానికి సిద్ధపడ్డారు ఆస్పత్రి ఉద్యోగులు ఆ పరిస్థితిలో ఇద్దరినీ విడదీశారు.

బిడ్డ ఎవరిదో తేల్చుకునేందుకు జిల్లాకలెక్టరు దగ్గరకు వెళ్ళాలని ఇరు పక్షాలవారూ నిశ్చయించుకున్నారు.

వర్షానంతరము వెలుగు సూర్యరశ్మివలె, చిరునవ్వు దినమును ఉత్సాహదాయకముగా చేయును.
మీ తిరునవ్వును బినాకాతో విశేషముగా వెలిగించుము బినాకా సల్ఫో-యునీలియేటుతో కూడినదై విశేష శుభ్రతచేయు గుణములు కలది.

CBX-30096

'అనాసిన్'
నొప్పిని జయించుటకు
నాలుగు మందుల కూడిక
1 క్వినైన్ సల్ఫేట్ 2 ఎనాటిన్
3 కఫన్ 4 అనటిల్ సాలిసిలిక్ ఏసిడ్

అనాసిన్ — గొప్ప బాధానివారిణి—వైజ్ఞానికంగా కూర్చబడిన నాలుగును దుంపను గలిగియున్నది అని నరమూల సమ్యక్తాపమందు సంయుక్తధర్మము జరిపి తలనొప్పులూ జలుబులూ, జ్వరము వంటివాని కడ నొప్పులను ది తూరిగా, మరతీతమైన శీఘ్రవిముక్తిని గలిగి చేసు బాధా నివారణకు అనాసిన్ తంతె అతివేగముగా పనిచేయునటి మరేదీ లేదు నేని చుటకు అనాసిన్ కన్నా అతిసురక్షితమైనటి మరేదీ లేదు జాగరకముందు కొనుడు! అనాసిన్ వైద్యుని బాధరయోగము వలెనే అది గుండెలకు హానిగాని కడుపు ఉల్బణముగాని కలిగి చేయదు అనాసిన్ అక్షరాలు జనంకు బాధానివారణ ఎందుకనగా స్థితివాడున్ను అనాసిన్ సు కొనగలరు
ఒక ప్యాకెట్ ధర 2 అణాలు మాత్రమే

నాలుగు మందుల సూత్రమైన 'అనాసిన్' వాడుడు

V 102

గంటల పంచాంగం

శ్రీ శుభకృత్సంవత్సర కార్తిక బహుళ షష్ఠి 1956 నవంబరు 23 శుక్రవారం సౌ షష్ఠి 22-11 పుష్య - 16-10 వర్జ్యం రా 4-7 ల 5-37 వ.
బహు సప్తమి నవంబరు 24 శనివారం సౌ సప్తమి 19-45 త్రే 14 శ్రీ వర్జ్యం రా 1-58 ల 3 24 వ.

ఆంధ్రపత్రిక
ఒకటికి యనిపించి మొదటిది
కరపత్ర పత్రికయను పత్ర మరుంబుక గగి ఉ
కొనుంబ కనిపేయుచుండి
కనాయనుకు పరమపత్రిక పరమంబెట్టెన్
(సుభాషితము)
శ్రీ శుభకృత్సంవత్సర కార్తిక బహుళ షష్ఠి
శుక్రవారం

సేనల ఉపసంహరణ

బ్రిటన్, ఫ్రాన్సు, ఇజ్రేల్ సేనల ఉపసంహరణ పూర్తి అయిన తరువాత సమితి సైనిక దళాలకు తుజ్జుట్లో పని వుండదని సమితి కార్యదర్శి చెప్పడం చాలు. సూయజ్ కాల్వలో పేర్పడిన అవరోధాలన్నింటిని తొలగించి తిరిగి మామూలుగా రాకపోకలు సాగేవరకూ, మధ్యప్రాచ్య సమస్య పూర్తిగా పరిష్కారమయ్యేవరకు సమితి సైనికదళాలు ఈజిప్టులో వుండాలనే బ్రిటన్, ఫ్రాన్సు ప్రతిపాదనలను శ్రీ హామర్షెల్డ్ అంగీకరించలేదు. కాగా ఐక్యరాజ్య సమితి సర్వసభ్యసమావేశతీర్మానాన్ని పాటించి, సేనలను ఎందుకు ఉపసంహరించుకోలేదని సమితి కార్యదర్శి బ్రిటన్, ఫ్రాన్సు, ఇజ్రేల్ విదేశాంగ మంత్రులను ప్రశ్నించారు. శ్రీ హామర్షెల్డ్ 'వైఖరి, విధానాలు' బ్రిటన్, ఫ్రాన్సు విదేశాంగ కార్యదర్శులను ఆగ్రహపరచినవి. సయ్యిద్ లేవు నుంచి సూయజ్ కాల్వ ప్రాంతంనుంచి బ్రిటిష్ సేనల ఉపసంహరణ దశలవారీగా జరుగుతుందని బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటించినది. ఈజిప్టులో సమితి సైనిక దళాల కార్యక్రమం గురించి సమితి కార్యదర్శి సర్వసభ్య సమితికి సమర్పించిన నివేదికదృష్ట్యా బ్రిటన్, ఫ్రాన్సులు వెనుకటి నిర్ణయాన్ని ఎంత వరకు పాటిస్తాయో చూడవలసి వున్నది.

బ్రిటిష్ విదేశాంగ శాఖ కార్యదర్శి తమ సేనలను ఉపసంహరించుకుంటున్నట్లు సమితి కార్యదర్శికి లేఖ వ్రాసినట్లు తెలుస్తున్నది. సూయజ్ కాల్వ మరమ్మత్తు శీఘ్రంగా జరగడానికి కాల్వ ప్రాంతం నుంచి బ్రిటిష్, ఫ్రెంచి సేనల ఉపసంహరణ త్వరగా జరగవలసి వున్నది. విదేశీ సేనల ఉపసంహరణ పూర్తి అయిన తర్వాతనే కాల్వ మరమ్మత్తు ప్రారంభం కావాలనే ఈజిప్టు ప్రభుత్వ సూచనను సమితి కార్యదర్శి అంగీకరించారు. కనుక బ్రిటన్, ఫ్రాన్సులు సేనల ఉపసంహరణకు వెంటనే అంగీకరించక తప్పదు. సేనల ఉపసంహరణకు అంగీకరించడమేగాక, సేనల ఉపసంహరణ కార్యక్రమాన్ని అతి శీఘ్రంగా ముగింపవలసి వుంటుంది.

పశ్చిమాసియా విషయంలో బ్రిటిష్ ప్రభుత్వ విధానంకూడా క్రమంగా మారుతూ వున్నట్లు సూచనలు కన్పిస్తున్నవి. మంత్రివర్గంలో రెండు పక్షాలు పర్చడినట్లు, సూయజ్ ప్రాంతం నుంచి, సమితితీర్మానం ప్రకారం సేనలను ఉపసంహరించుకోవాలనేవారు అధికసంఖ్యాకులుగా వున్నట్లు స్పష్టమైనది. సమితి తీర్మానాలపై బ్రిటిష్ ప్రభుత్వం ఏ అభిప్రాయాలను వెల్లడిస్తూ వున్నా, సైనిక ఉపసంహరణపై ఏ ప్రకటనలు చేసినప్పటికి, చివరికి పశ్చిమాసియా నుంచి పూర్తిగా వైదొలగగలదని ఇది వరకే స్పష్టంచేసినాము. సమితి కార్యదర్శికి బ్రిటిష్ విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ సెల్విన్ లాయిడ్ వ్రాసిన లేఖవల్ల సమితి తీర్మానాన్ని బ్రిటిష్ ప్రభుత్వం పూర్తిగా అమలు జరుపుతుందని స్పష్టమైనది. బ్రిటన్ నదుద్దేశానికి సూచనగా వెంటనే ఒక దళాన్ని ఉపసంహరించుతున్నట్లు శ్రీ లాయిడ్ ఈ లేఖలో వెల్లడించారు. ఫ్రాన్సు, ఇజ్రేల్ విదేశాంగమంత్రులు కూడా ఇదే విధంగా సమితి కార్యదర్శికి వ్రాసినారు. ఐక్యరాజ్యసమితి తీర్మానాలను పూర్తిగా అంగీకరించి అమలు జరుపగలమని వీరు ఈ లేఖలలో సూచించారు. సయ్యిద్ లేవు, సూయజ్ కాల్వ ప్రాంతంనుంచి విదేశీసేనల ఉపసంహరణ త్వరలోనే పూర్తి కావచ్చునని ఆశింపవచ్చును. సూయజ్ కాల్వలో నౌకలు రాకపోకలు తిరిగి యథాప్రకారంగా జరగడానికి మూడు నాలుగు మాసాలు అయినా పట్టవచ్చును. ఈ లోపు సూయజ్ కాల్వపై అధ్వర్యానికి సంబంధించిన సమస్యలను, అరబ్-ఇజ్రేల్ సరిహద్దుల సమస్యను పరిష్కరించడానికి సమితి అధ్వర్యానే సంప్రదింపులు ప్రారంభం కావచ్చును. స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలకు భంగకరంగాని రాజీ పరిష్కారాన్ని అంగీకరించడానికి ఈజిప్టు ఎప్పుడూ సిద్ధంగానే వుంది.

బ్రిటన్, ఫ్రాన్సు, ఇజ్రేల్ దురాక్రమణ వ్యవహారం తృప్తికరంగా పరిష్కారమైనదనే సంతృప్తితో మధ్యప్రాచ్యానికి సంబంధించిన ముఖ్యసమస్యలను ఉపేక్షించడం ప్రమాదకరం. అగ్రరాజ్యాలను సహకరించ అదుపులో వుంచగలశక్తి ఐక్యరాజ్య సమితికి వున్నదని ఈ సంఘటనలవల్ల వెల్లడి అయినది. కాబట్టి సమితి అధ్వర్యానే ఇతర సమస్యల పరిష్కారానికి కూడా ప్రయత్నాలు జరగడం వాంఛనీయం.

సహకార పద్ధతిలో చిన్న పరిశ్రమలు

యజమానులకు డైరక్టరు విజ్ఞప్తి

విజయవాడ, నవంబరు 21. రెండవ పంచవర్ష ప్రణాళికలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యాల ప్రయోజనాన్ని పూర్తిగా పొందడానికి వీలుగా సహకార సంఘాలను ఏర్పాటు చేసుకోవలసిందిగా చిన్న పరిశ్రమల యజమానులకు వాణిజ్యం, పరిశ్రమలశాఖ డైరక్టరు శ్రీ కె. వి. విశ్వనాథన్ విజ్ఞప్తి చేశారు.

ఇంకా ఎక్కువ వస్తువులను తయారు చేయించడానికి వీలుగా రెండవ పంచవర్ష ప్రణాళికలో పరిశ్రమలకు అధిక ప్రాముఖ్యం ఇచ్చారని కాస్త చిన్న పరిశ్రమల యజమానులు సంఘం కట్టి విశ్వాసానికి దెబ్బతగు పరిస్థితిని చెప్పారు. ఇంకా ఇట్లా అన్నారు: "మీ సంఘంలో ఇంకా ఎక్కువమంది సభ్యులను చేర్చుకోండి. మీ సమస్యలను కూడా చర్చించి ప్రభుత్వ దృష్టికి తీసుకు పోవడం జరుగుతుంది. తయారుచేసే వస్తువులు ఎగుమతి చేయడం అన్నదే కాకుండా వీలుగా మేలిరకం వస్తువులను తయారుచేసే విషయమై శ్రద్ధ వహించండి."

మద్రాసు కొత్త గవర్నరు

మద్రాసు, నవంబరు 22:

త్వరలోనే గవర్నరుగా నియమితులైన శ్రీ ఎ. జె. జాన్ నవంబరు 10 న ప్రమాణస్వీకారం చేస్తారని తెలుస్తున్నది.

సయాజీ రావు లక్ష్మణ శీలం

బొంబాయి శాసనసభ సభాపతి

బొంబాయి, నవంబరు 21: బొంబాయి శాసన సభాపతిగా కాంగ్రెసు అభ్యర్థి శ్రీ యస్. యల్. శీలం ఎన్నికయ్యారు. తమయనకు 887 ఓటు, తమయనతో పోటీచేసిన శ్రీ వి. యస్ పాటిల్‌కు 54 ఓటులు వచ్చాయి.

జీవిత సంగ్రహం

శ్రీ సయాజీరావు లక్ష్మణశీలం బొంబాయినగరంలో నివసించే ఆంధ్రులు చిరి పెద్దలు సౌదాలకాదు ప్రాంతాలనుంచి వచ్చినవారు. ఇప్పటికీ వీరు ఇంట్లో తెలుగే మాట్లాడుతారు. చిన్నప్పుడు తెలుగు చెప్పుకోవడమే అన్నట్లు అవకాశాలుండేవి కావు. భార్య, పి. లక్ష్మీబాయిగారు తెలంగాణా వారే.

శీలంగారు మే 18 1896 లో జన్మించారు. బలవిమోచనోద్యమం తీవ్రంగా ఉండేటప్పుడూ స్నేహితులతో కబుర్లు చెప్పేటప్పుడూ, స్నేహితులు అకస్మాత్తుగా వివేచనప్పుడూ మీ పాలన తీరుగా మెలిపేస్తూ ఉంటారు వదలక ఒక పెద్దవారిగా.

నలిలలో తెలుగు మరాఠీ, ఉర్దూ, హిందీ, గుజరాతీ, ఇంగ్లీషు భాషలు కూడా మాట్లాడగలరు - వ్రాయగలరు

బి. ఏ, ఎల్ ఎల్. బీ లో ఉత్తీర్ణులై కూడా వీరిని న్యాయవాదవృత్తి ఆకర్షించలేదు. న్యాయశాస్త్ర కళాశాలను వదలివేసినప్పుడు గాంధిజీతోడ్కుని ఉద్యమంలో ప్రవేశించారు. ఇతర ఆకర్షణలు మరికొన్నివున్నా జాతీయోద్యమంలోనే ఉండిపోయారు. కొంతకాలమైనా మూడు మూడు ఇలా కొనాగారవాసం చేశారు.

లోకమాన్య కాలకాంగ్రెసరిలక్ విద్యాకాంతరం తిలక్ స్వరాజ్యనిధి సంఘం కొలంబియాలో శీలంగారు ప్రముఖులు. ఆ సంఘానికి వీరు కార్యదర్శిగా, కట్టుబట్టలు కూడా లేకుండా విదేశాలకు వెళ్లి అక్కడ మూడ్యాలు జీవితి యాత్రలో అంతిమ మజిలీ అయిన పారిపోతే సముద్ర తీరంలో కలవిగ్రహాన్ని నిలిపారు. బ్రిటిషు ప్రభుత్వ కారణంగా తూపని చేశారు. కానీ శీలంగారు మరి కొంతకాలం కాలకూటుల బాధించగలిగారు.

ఆంధ్రులు కలవల కొలకి నుంచి నివసించే కాకూటిపురంలోనే వీరి స్వగృహం. తమయ్య గిరాంకం సమీపంలో ఉంటే శత్రువులే ఉంటున్నారు.

శీలంగారు 13 సంవత్సరాల క్రితం కాంగ్రెసు 5లో ప్రముఖ సభ్యులు అనేక ముఖ్య నిర్ణయాలకూ అభివృద్ధి కార్యక్రమాలకూ కారకులైనారు.

శీలంగారు బొంబాయి విశ్వవిద్యాలయ సెనేటులోనూ, అకడమిక్ కౌన్సిలులోనూ, కాంగ్రెస్ విద్యా సంఘంలోనూ, మధ్యవిభేద సంఘంలోనూ, చాలకాలంనుంచి సభ్యులు, గత కొన్ని సంవత్సరాలన్నకనుంచి బొంబాయి కాసన సభలో కాంగ్రెసు పక్షపు నాయకులలోనూ ఉన్నారు.

గమనిచిన 18 మహాసభలలో నూ, బొంబాయి రాష్ట్రంలో భాషాప్రయుక్త రాష్ట్రాలవిభజన వాదోపవాదాలు చెలరేగినాయి ముఖ్యమంత్రిగా ఉన్న మొరార్జీదేశాయి బొంబాయి ప్రాంత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. కె. పాటిల్, అప్పటికీ, ఇప్పటికీ స్వేచ్ఛాపాలు బొంబాయి రాష్ట్రానికి అనుకూలులు. అప్పటి ముంబాయిలోని శ్రీ భావ్ మహాజన్ కీలక, పార్లమెంటు సభ్యులు శ్రీ ఎస్. వి. గాడిల్ పక్షరంతో కలసిన సంయుక్త మహారాష్ట్ర కోరికకు కాస్త. వేటి ముఖ్యమంత్రి శ్రీ యశ్వంతరావు చవన్ (స్వాతంత్ర్యాన్ని కనుకూలులు) కాంగ్రెసు పక్షంతో ప్రతిపాదించారు ఆ రోజుల్లోనూ, శీలంగారు కలవర పడక స్వాతంత్ర్యాన్ని కోడ్చేశారు.

కానీ శీలంగారు అందరికీ మిత్రులుగానే ఉన్నారు. బొంబాయి నగరంలో ఏ ముఖ్య అంశం వైపయినా సరే కొనసాగి పక్షపాతి శీలంగారి వలలో శీలంగారి వాయుకత్వం, శీలంగారి తోడ్పాటు అవసరం. బొంబాయి కాసనసభలో ఖేదాభిప్రాయాలు పక్షే శీలంగారి వలలో అవసరం.

బొంబాయి నగరస్థ పరిష్కారమైనది. ఆంధ్ర-తెలంగాణా కేంద్రమైనది, అది శీలంగారు ఎప్పుడూ అనదిస్తూ ఉంటారు.

పరిపాలన పదవి శీలంగారి ప్రతిభకు, సేవాభిలాషకు ఎక్కువ అవకాశాల నీయగలదు. (పై హా. రా.)

వేపనపల్లి ఫిర్కా హెూసూరు తాలూకాకు చెందిన సహజభాగమే [కో. రా.]

హెూసూరు తాలూకాలోని మూడు జమీందారీలలో వేపనపల్లి

యొక్క నీరికి అంకుశగిరి జమీందారి యనూ పేరు తాలజమీందారియొక్క తూర్పు భాగములో వేపనపల్లి ప్రాంతముంటారు. ఇది జమీందారీ భాగమైనందున నీరికి వేపనపల్లి ఎస్టేటు ఫిర్కా యని పేరు గలిగినది.

వేపనపల్లి తూర్పున చిత్తూరు జిల్లాలోని పశ్చిమ తాలూకాను ఆనుకొనియున్నది పశ్చిమ తాలూకా దక్షిణ సరిహద్దు గీరి వేపనపల్లి ప్రాంతమునకే గాక దానికి ఆవల తూర్పున క్రిష్ణగిరి తాలూకాకు ఉత్తరపు వెల్లగాయున్నది. అందువల్ల చిత్తూరు జిల్లా దక్షిణపు వెల్ల, హెూసూరు తాలూకాలోని చేరిక ఎస్టేటు తూర్పుకొనముండి ప్రాంతించి క్రిష్ణగిరి తాలూకా ఉత్తరపు వెల్ల కడపటివరకు సుమారు 25 మైళ్ళ మేరకు వ్యాపించియున్నది. వేపనపల్లి ద్వారా హెూసూరు తాలూకా ఆంధ్ర రాష్ట్రమును ఆనుకొనియున్నది. ఈవిధంగా యున్నందువలనను, తెలుగు వారే ఇక్కడి అధిక సంఖ్యాకులుగ నున్నందువలనను, ఈ ప్రాంతము ఆంధ్ర రాష్ట్రములో చేరవలసియున్నది. భారత ప్రధాని ఆంధ్రరాష్ట్ర నిర్మాణమును గూర్చి పార్లమెంటులో 19 12-రిజాలు మూడూ చుట్టుచు మద్రాసు నగరము మినహా మద్రాసు రాష్ట్రంలోని అన్ని ఆంధ్ర ప్రాంతాలతో కలిసి ఆంధ్ర రాష్ట్రము నిర్మాణము గావింపవలెనని చెప్పినారు గాన ఈ ప్రకటన నమస్కరించి పరిశీలన మద్రాసులోను హెూసూరు తాలూకా ఆంధ్ర రాష్ట్రములో చేరవలసియున్నది. వేపనపల్లితో కూడిన హెూసూరు తాలూకాను ఆంధ్ర రాష్ట్రములో కలిపి ఆంధ్ర రాష్ట్ర నిర్మాణము గావింపవలెనని చెప్పినారు గాన ఈ ప్రకటన నమస్కరించి పరిశీలన మద్రాసులోను హెూసూరు తాలూకా ఆంధ్ర రాష్ట్రములో చేరవలసియున్నది. వేపనపల్లితో కూడిన హెూసూరు తాలూకాను ఆంధ్ర రాష్ట్రములో చేర్చి ఆంధ్ర రాష్ట్ర నిర్మాణము గావింపవలెనని 1987లో ఇక్కడ గావించిన తీర్మానములో ఈ విషయం స్పష్టంగా యున్నది.

తీర్మాన పూర్వపాఠము

14-12-87 న లేవని ముఖ్యాధికారం మూడు గ్రామములో పథకేవి అనాలంచిన తీర్మానము.

"తెలుంజిలా హెూసూరు తాలూకా ఉండు ప్రజల భూమిభాగ ఆంధ్రులుగా నుండుట ఖచ్చితము, పక్కాన అభీకులు దున్నుకు కాటియంగు వారు భాగ అరవలుగాయుండుటకు వేపనపల్లి, ప్రజాపౌరుషమునకు చాల ఇబ్బందులు కలుగుచున్నవి. కావున ఈ తాలూకాను పూర్వము చేరియుండి, ప్రస్తుతము విడదీసి క్రిష్ణగిరి తాలూకాకు చేర్చబడియుండు, చేరిక పాత్రేపట్టులో ఏ భాగము వేంపల్లి ప్రాంతమును ఈ తాలూకాకు తురలచేర్చి, అలాగు ఏర్పడిన హెూసూరు తాలూకాను ఆనకట్టల్లో యున్న తెలుంజిల్లానుండి విడదీసి, తెలుగు జిల్లా యగు చిత్తూరుజిల్లాలో చేర్చి ప్రజాపౌరుషమును కలుగకేయవలెనని సర్కారువారిని మన కాశాము రాష్ట్రమంత్రులను వేడుకొనుచున్నారము. దీనివివరించి తగు శ్రద్ధ తీసుకొని, ఆంధ్ర పథకారిని, ఆంధ్రరాష్ట్ర కార్యదర్శిని వేడుకొనుచున్నారము"

వేపనపల్లి హెూసూరు తాలూకాకు చెందిన భాగమని ఈ తీర్మానములో స్పష్టంగా తెలియుచున్నదికదా! వేపనపల్లి ప్రాంతము హెూసూరు తాలూకా అభీకులు కొనదేమూరము. పూర్వము అనగా 1920 వ ప్రాంతమున వేపనపల్లి నుండి హెూసూరుకు బస్సులు నుండి మార్గములుండలేదు. వేపనపల్లికి పోయి వచ్చుట అధికారులకు కష్టంగా యుండేది. క్రిష్ణగిరి తాలూకా అభీకుడు వేపనపల్లి కొంతదిగ్గరగా యుండుట వలన అధికారుల కష్టములకు తీర్చగలుగుదానికై వేపనపల్లి ప్రాంతాన్ని క్రిష్ణగిరి తాలూకాతో అంటగట్టారు. ప్రజల భాష, సంస్కృతి, అభిప్రాయాలను పరిశీలించకుండా అధికారుల పాలన కొరకు వేపనపల్లి ప్రాంతమును క్రిష్ణగిరి తాలూకాల

హంగరీ హక్కులకు భంగం రాదు

సమితిలో భారత తీర్మానంపై మీనన్ వివరణ

ప్రవాసం తగదనే క్యూబా తీర్మానానికి కూడా సమ్మతి

న్యూయార్కు, నవంబరు 21 : సమితి సర్వసభ్య సమావేశం వారు నేడు హంగరీని గురించి భారత దేశం, శ్రీలంక, ఇండొనేషియాలు కలిపి ప్రతిపాదించిన ఒక తీర్మానాన్ని, క్యూబా ప్రతిపాదించిన మరో తీర్మానాన్ని గూడా ఆమోదించారు.

భారతదేశం, శ్రీ లంక, ఇండొనేషియాలు తమ తీర్మానంలో హంగరీ ప్రభుత్వాన్ని సమితి కార్యదర్శి కోరినట్లు సమితి పరిశీలకులను తమ దేశంలో ప్రవేశించనీయవలసిందని, వారి పనుకు క్తికి ఇందువల్ల భంగం ఏమీ వాటిల్లకుండానే తమ పని చేయవలసిందని కోరారు. ఈ తీర్మానాన్ని సమితి 58-7 ఓట్లతో ఆమోదించింది. 14 మంది ఈ తీర్మానం మీద ఓటుచేయకుండా వూరుకున్నారు.

క్యూబా తీర్మానం : హంగరీనుంచి ప్రజలను ప్రవాసం పంపించడాన్ని ఖండిస్తున్న తీర్మానం. దీనికి అనుకూలంగా 55 ఓటు వచ్చాయి. 10 రాజ్యాలు వ్యతిరేకంగా ఓటు చేశాయి. 14 రాజ్యాలు తటస్థంగా వున్నాయి. భారతదేశం, ఈజిప్టు, అఫ్ఘనిస్తాన్, ఇండొనేషియా, జోర్డాన్, లిబియా, మొరాక్కో, సౌదీఅరేబియా, సూడాన్, సిరియా, ట్యూనీషియా మేమెన్‌లు తటస్థంగా వున్నాయి. యుగోస్లావియా, రష్యాకూటమి రాజ్యాలు వ్యతిరేకంగా ఓటు చేశాయి.

పాకిస్తాన్ ఈ రెండు తీర్మానాలకు అనుకూలంగా ఓటు చేసింది

ఈ తీర్మానాలమీద చర్చలో సమితి కార్యదర్శి తమంతట తాను హంగరీకి బాధ్యతను గూర్చి ఇంకా అట్లాగే వున్నదని హంగరీ ప్రభుత్వం ఇందుకు అమోదిస్తే సంతోషిస్తానని అన్నారు.

కృష్ణ మేనన్ విజ్ఞప్తి

భారతదేశం, శ్రీలంక, ఇండొనేషియాల తీర్మానం ఓటు కు పోయేముందు శ్రీ కృష్ణమేనన్ హంగరీ ప్రభుత్వానికి ఇలా ఒకవిజ్ఞప్తి చేశారు: "సమితి పరిశీలకులను కానీయవలసిందని, అక్కడి పరిస్థితులకు స్వేచ్ఛగా వారిని పరిశీలించవలసిందని నేను హంగరీ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాను. ఈ సమస్యవిషయంలో మా ప్రభుత్వం విధానంఎమిటో అందరికీ తెలిసిందే. తగిన పాత్రంలేకుండా మేము ఏమీ సమస్యగాని బలపరచము. తమిషయంలో సమితి కార్యదర్శిచేస్తున్న కృషికి మేము బలపరుస్తున్నాము. ఈ కృషి ఇప్పటికే కొంత ఫలించింది. ఇది పూర్తిగా ఫలిస్తుందని మేము ఆశిస్తున్నాము. మాకు హెచ్చరికలు అవసరమే అలవాటులేదు. అయినా ఈమాట చెప్పవలచుకున్నాను సమితి కార్యదర్శి ఈ ప్రయత్నాన్ని హంగరీ అనుకూలి పై, అప్పుడు అన్నీ బాధ్యతలను ప్రభుత్వం భరించిందనటానికి వస్తుంది పూర్తిగా సందర్భంలో మేము ఎటువైపు మొగ్గి వ్యవహరించడం వుండదు భాధ్యత గల ఏ ప్రభుత్వం అయినా పరే, తన విధానాలన్నీ యదార్థ విషయాలు ఆధారంగా నిర్ణయించుకోవాలి. అట్టి "యదార్థ విషయాలను గ్రహించటం కోసమే మేము తీర్మానాన్ని తెచ్చాము"

సమితి కార్యదర్శిని బుడాపెస్టులోనే కలుసుకోవాలి

"హంగరీ ప్రభుత్వం వారు సమితి కార్యదర్శిని ఎక్కడో ఇంకో దేశంలో కలుసుకుంటున్నారు అది పద్ధతి కాదు. ఆయన్ను వారు బుడాపెస్టులోనే కలుసుకోవడం మంచిది ఇందుకు తీర్మానం తగు విధంగా తోడ్పడగలదనే అనుకుంటున్నాము. అదిగాక ఈ మా తీర్మానాలు ఈ సమితిలో అన్ని వర్గాల వారు బలపరుస్తున్నారు అందువల్ల ఈ ప్రార్థన మన హంగరీ ప్రభుత్వం తిరస్కరించదనే అనుకుంటున్నాను.

"సమితి కార్యదర్శి శ్రీ హామర్ షెల్డ్ భారతదేశం సమితి పరిశీలక బృందంలో పని చేస్తుంది అని ముగ్ధుల్ని అడిగారు. హంగరీ ప్రభుత్వం ముందు ఇందుకు అనుమతించాలి గదా! ఆ ప్రభుత్వం అనుమతిస్తే, మాకు ఎటువంటి అభ్యంతరాలూ లేవని చెప్పాము. సమితి పరిశీలకులను తమ దేశంలోకి హంగరీ ప్రభుత్వం రానిస్తే అప్పుడు మేము తగిన స్థానం పరిశీలనగా పంపుతాము. ఈ కారణంవల్ల భారత ప్రభుత్వం హంగరీ వ్యవహారంలో కొంత సంయమనంతో వ్యవహరిస్తున్నది. ఇటువంటి పరిశీలనలో పాల్గొనడానికి పుట్టిన దేశంలో పంయమనంలో వ్యవహరించాలా వద్దా! సమితి ఈ అంశాన్ని అర్థమౌతుందను కుంటాను.

సమస్య త్వరగా తేలాలి

ప్రపంచంలో ఏ శక్తులైనా సరే, తనకు ఇచ్చుకున్నపద్ధతిని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవచ్చు, ఇది భారత ప్రభుత్వం యొక్క నిష్కర్షమైన అభిప్రాయం. అందువల్ల ఈ హంగరీ సమస్య త్వరగా తేలిపోవాలని మా ప్రభుత్వం ఆశిస్తున్నది.

"హంగరీలో ప్రజలుపడిన కష్టాలను చూచి, మా ప్రభుత్వం అక్కడికి మందులు, ఆహార పదార్థాలు అవసరమైనంగా పంపుతున్నది. వీటితో పాటు ఒకవిమానం హంగరీకి బయలుదేరి వెళ్ళింది.

"ఇక హంగరీ ప్రభుత్వం సమితి పరిశీలకుల విషయంలో అనుకూల వైఖరిని అవలంబిస్తుందని అనుకుంటున్నాను వీరు హంగరీ ప్రభుత్వానికి విరుద్ధంగా ఏమీ చెయ్యరు. అని గూడా మేమీ ఇస్తున్నాను సమితిలోని హంగరీ ప్రతినిధి ఈ మా అభ్యర్థనను వెంట నే తమ ప్రభుత్వానికి తెలియజేయాలి. అటా చేయవలసిందిగా ఆయన్ను నేను ప్రార్థిస్తున్నాను"

సమితి కార్యదర్శి సంసిద్ధత

శ్రీ మీనన్ ప్రసంగించిన వెంటనే సమితి కార్యదర్శి శ్రీ హామర్ షెల్డ్ ఇలా మీడియాలో, తాను ఇప్పుడైనా సరే బుడాపెస్టుకు పోవడానికి సిద్ధంగా వున్నానని ప్రకటించారు.

"నేను నియమించే పరిశీలకులను హంగరీ ప్రభుత్వం తమ దేశంలో శ్రీ రానీయవలసిన్నది. వారిని ఈ తమ నిర్ణయాన్ని పునః ఆలోచించుకోవలసిందిగా కోరుతున్నాను వారి కాన్వాసన్నను రానీయకపోతే అప్పుడు ఇప్పుడైనా సరే నేను అందుకు సిద్ధంగా వున్నాను అన్నారు.

పాశ్చాత్యుల విమర్శలకు సమాధానం

ఇక ఈ సమస్యలో పాశ్చాత్య రాజ్యాలు ఆసియా ఆఫ్రికా రాజ్యాలను గూర్చి చేసిన విమర్శలకు శ్రీలంక ప్రతినిధి, ఇతర ఆరబ్ రాజ్యాల ప్రతినిధులు సరిగా సమాధానం ఇచ్చారు. "మరాక్రమణ ఎక్కడ జరిగినా మేము ఖండించేం. అంగులో మాకు పక్షపాతాలు ఏమీలేవు. కాని మేము ఏ విషయాన్ని కాని సంఘర్షణను యుద్ధాన్ని పెంచాలనే దృష్టితో ఆలోచించము ఇప్పుడు హంగరీలో ప్రజలను ప్రవాసం పంపడం ఉదంతాన్నే తీసుకుందాము కొన్ని రాజ్యాల ఈ పని అక్కడ జరుగుతోంది అంటున్నారు హంగరీ విదేశాంగ మంత్రి ఇదంతా అబద్ధం అంటున్నారు. మరి కొన్ని దేశాలు గూడా అట్లానే అంటున్నాయి. ఇటువంటి పరిస్థితిలో చేయవలసింది ఏమిటికి విస్పష్టం లేవ వారిని పంపి, అక్కడ విజయం ఏమి జరుగుతోందో తెలుసుకోవాలి ఖండన మండనలతో పని జరగకుండా? అందుకే మా తీర్మానాన్ని తెచ్చాము. హంగరీ ఈ తీర్మానాన్ని అమోదిస్తుందా పరే లేదా ఈ విషయంలో తగు పాత్యాన్ని లోకం చెయ్యడం వారికి ఇష్టం లేదని, అది తమకు లాభం కల్గించదని వారు భావిస్తున్నారని తేలుతుంది అని శ్రీలంక ప్రతినిధి శ్రీ సుబసర్వే అన్నారు.

ఇండొనేషియా ప్రతినిధి శ్రీ సుజర్వో మాట్లాడుతూ హంగరీని గురించి పరస్పర విరుద్ధంగా వున్న వార్తలు వస్తున్నాయని వాటిల్లో నిజానిజాలు తేలేదాకా ఎవరు ఏమి చెయ్యడం గాని తగదు అని అన్నారు ఇటువంటివి వ్యాప్తిలోకి తీసుకువచ్చి పరిస్థితిని అర్థంచేసి చెప్పివుండాలి ఇప్పుడు సర్వసాధారణంగా జరుగుతున్న పనిగా వున్నదని, అందువల్ల అసలు సంగతి తెల్సుకోకుండా ముందు వ్యవహారాన్ని నిర్ణయించుకోడం మంచిది అని ఆయన మాట్లాడారు.

సమితిలో జాతి విద్వేషం

లెబనాన్ ప్రతినిధి శ్రీ ఎడ్వర్డు రిట్క్ తూలా అన్నారు ఈ సమితిని చూస్తుంటే బాధ ఆశ్చర్యం వేస్తూ వుంటుంది తెల్లవాళ్ళు పరిగణ వచ్చినప్పుడు దీని పనికి ఒక విధంగా వుంటోంది ఆఫ్రికన్‌లు, ఆసియన్‌లు పరిగణ వచ్చినప్పుడు ఇంకో విధంగా వుంటున్నది యూరోపియన్‌ల జాతీయ ఆసియా ఆఫ్రికా జాతీయ వాదం మహోన్నతంగాను కన్పిస్తూ వుండటం విచిత్రం ఇక మేము దురాక్రమణ ఎక్కడ జరిగినా ఖండించి తీరుతాము. ఈజిప్టులో, అల్జీరియాలో, గాజాలో, దక్షిణ ఆఫ్రికాలో ఎక్కడ మానవ స్వాతంత్ర్యానికి ఆటంకం కల్గినా, మేము పోరాటం సాగించే తీరతాము.

ప్రవాసాల ఉదంతం: రష్యా ఖండన

ఈ చర్చ ముగిస్తూ వుండగా రష్యా విదేశాంగమంత్రి వదేకమీనాన్ మాట్లాడారు. హంగరీలో ప్రవాసపు ఉదంతాలను ఖండించారు. ఈజిప్టులో ఆంగ్లో, ఫ్రెంచి, ఇజ్రాయిలీ దురాక్రమణను కప్పడానికి ఇక్కడ ఈ ప్రయత్నం జరుగుతున్నదని, ఈ ప్రవాస ఉదంతాలు అమెరికా ప్రతినిధి సృష్టించిన అధునాతన కల్పనలని శ్రీ షెపిలాన్ అన్నారు. అమెరికా ప్రతినిధి శ్రీ లాడ్జ్ హంగరీలో కొన్ని ప్రాంతాలలో ఈ ప్రవాసకార్యం కొనసాగుతూ వుండగా దూసివచ్చిన్నట్లు ఇక్కడ కొన్ని కథలు చెప్పారు. ఆ ప్రదేశాలనుంచి కార్మికులు పంపిన తంతివార్తలు నా దగ్గరవున్నాయి. వారు అటువంటివేమీ తమ ప్రాంతాల్లో జరగలేదంటున్నారు అని చెప్పారు.

ఇదంతా ఈ అమెరికా ఎందుకు చేస్తున్నదంటే, పశ్చిమ ఆసియా వ్యవహారంనుంచి సమితిని పక్కకి మళ్ళించాలని చేస్తున్నది అక్కడ పరిస్థితి నానాటికి అధ్వాన్నం అవుతున్నది. ఇప్పుడు ఇజ్రాయిల్ ఆంగ్లో-ఫ్రెంచి బలాల ఆండతో తమ ఏరిపోతులలో బలాన్ని కేంద్రీకరిస్తున్నట్లు సిరియా ఫిర్యాదు చేస్తున్నది అట్లా జరిగితే ఘోరంగా తీయాదవుతున్న వ్యవహారాన్ని గురించి సమితి చెంటనే పట్టు దిగడం మంచిది అని ఆయన కోరారు.

పోలండు తాటస్థ్యం

భారతదేశం, శ్రీ లంక, ఇండొనేషియాల తీర్మానంమీద ఓటు జరిగి వస్తున్నప్పుడు పోలండు తటస్థంగా ఓటు చేయడం అందరికీ ఆశ్చర్యాన్ని కలించింది. తక్కిన రష్యాకూటమి రాజ్యాలన్నీ వ్యతిరేకంగా ఓటుచేయగా, యుగోస్లావియా తోపాటు, పోలండు గూడా తటస్థంగావుంది. బల్గేరియా, చెకోస్లావేకియా, హంగరీ, రొమేనియా, పోలండు, ఇథియోపియా, జోర్డాన్, ఫిన్లాండ్, పరాగ్వే, సౌదీఅరేబియా, సిరియా, యేమన్‌లు గూడా ఈ తీర్మానంమీద ఓటు యివ్వలేదు.

కాందిశీకులకు సహాయం

ఈ ఓటింగు పూర్తిగా గా హంగరీ కాందిశీకులకు సహాయం చెయ్యవలసిందిగా కోరుతూ ఆస్ట్రేలియా, బెల్జియం, డెన్మార్క్, అమెరికాలు ఒక తీర్మానాన్ని ప్రతిపాదించాయి. దీన్ని సమితి 69 2 ఓట్లతో ఆమోదించింది

ఇక ఆసియారాజ్యాల హంగరీ తీర్మానం సమితి పక్షాలలో చాలా మందిలో క్షోభకల్గించింది. ఛాంగ్ ప్రతినిధి దగ్గరనుంచి మెస్సోలో ప్రతినిధివరకు దీన్ని గూర్చి అంతా అటు ఇటూ గూడా తమ భావాలను బల్లడిచేశారు. ఛాంగ్ ప్రతినిధి "ఇదో పెద్ద అడుగు" అన్నారు మెస్సోలో ప్రతినిధి "సమితి కార్యదర్శికి ఇది నిజంగా బలపరుస్తుంది" అన్నారు.

పశ్చిమ రాజ్యాలవారు కొంత అసంతృప్తిని వెల్లడించినా మొత్తంమీద అత్యధిక పక్షాన్నాయకులు ఈ తీర్మానం పాసవ్వడం సంతోషించారు.

ఈ తీర్మానాన్ని తయారు చేసేముందు శ్రీ మీనన్ విన్న ఇన్నేవాజీ ప్రభుత్వంలోని మంత్రిగారున్ను శ్రీ సమితి అన్నారెడ్డి కలుసుకున్నారు అసలు ఇక్కడికి కారణార్థియై వచ్చింది శ్రీ మీనన్‌కు హంగరీ పరిస్థితి వివరించి చెప్పింది ఆ అనంతరం శ్రీ మీనన్ రష్యా ప్రతినిధి శ్రీ వి. కుజ్నెత్సోవ్‌ను కలుసుకున్నారు ఆసియారాజ్యాల తీర్మానాన్ని గురించి ఆయన తో ఈయన చర్చించి వుంటాడని అంతా అనుకుంటున్నారు. హంగరీలో కార్మికులను భారతీయ కార్మికపరిషత్తును ప్రభుత్వం జరుపుకోనీయ లేదని అక్కడి కార్మిక సంఘాలు 48 గంటల సమ్మెను ప్రకటించినట్లు బుడాపెస్టు నుంచి వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది

కేరళలో సుస్థిర ప్రభుత్వం

తక్షణ కర్తవ్యమని రామకృష్ణరావు హితవు

తిరువనంతపురం, నవంబర్ 21: కేరళ ప్రజల పురోభివృద్ధికి సుస్థిర ప్రభుత్వ స్థాపన ప్రథమ కర్తవ్యమని కొచిన్ గవర్నర్ గా తిరుమనిగులైన శ్రీ బూరుల రామకృష్ణరావు చెప్పారు

శ్రీ రామకృష్ణరావు తిరువేంద్రం ఎక్స్‌ప్రెస్‌లో యివాళ పాయంత్రం యిక్కడకు చేరుకున్నారు రైల్వే స్టేషన్ వద్ద, కేరళ యూనిటు సుబ్రహ్మణ్యం, ముఖ్య కార్యదర్శి శ్రీ యస్. ఇ. యస్. రాఘవాచారి, పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ పాన్నారంకుట్టి, యితర కార్యదర్శులు శ్రీ కాకుళ్ళకృష్ణరావు స్వాగతం చెప్పారు.

రాజభవనంవద్ద పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, తాను కాంగ్రెస్ వాది అయినప్పటికీ, కాంగ్రెసేతర పక్షాల సహకారంతోనే సంకీర్ణ మంత్రివర్గం ఏర్పడాలని తాను కోరుకున్నానని తెలిపారు.

న్యూఢిల్లీ, నవం 21 యాత్రాశాస్త్రజ్ఞులు సంతలు, తిరుజాతులు, ప్రదర్శనలకు వర్తించే ప్రయాణికులపైనా ఆస్థులపైనుండి తిరిగివచ్చే ప్రయాణికులపైనా పన్ను విధించేబిల్లులలోకి సవరణ ప్రవేశపెట్టారు. "త్రి జాపర్ తన విదేశాంగ విధానాన్ని మూటగట్టుకొనడంలో త్రి నెహ్రూను ఉపదేశపరిచగా తీసికొంటున్నాడు. ఇది స్పష్టమైన విషయం. ఇందువల్ల మనం అత్మ పరిశోధన చేసికొని, విదేశాంగ విధానాన్ని పరిశీలిస్తుకోవాలి. పాకిస్తాన్ కక్షిమీద పంపబడ్డ సాయుధులు ఈజిప్టుకు ఎలాంటి హాని చేయకపోయినా, పాకిస్తాన్ కక్షలలో పాలుపంచుకొని ఈజిప్టు పక్షాన్ని పట్టుకుంటాడా అనలేదు."

'మన గమ్యస్థానం ఏమిటి' అనే శీర్షికతో 'డాన్' పత్రిక ఇలా వ్రాసింది "మన విదేశాంగ విధానాన్ని శత్రుపక్షాలు విమర్శిస్తున్నాయి. కొందరు దేశాలకి మన విధానం నచ్చదు. మన విదేశాంగ విధానాన్ని కాస్త తీసి పక్కనబెట్టి భారతదేశం ఎప్పటిలాగానే ప్రజాస్వామ్యాన్ని పోషిస్తుంది. త్రి జాపర్ మాటలలో సుఖం కనబడడం లేదు. అందువల్ల సుఖం అంటే ఈజిప్టుకు పనదు. ఏదో ఏమైనా సరే విధానాలు మరోసారి తప్పక చేయబడుతూ ఉండకూడదు. అమెరికా దేశపు స్పష్టమైన, శాస్త్రబద్ధమైన పాత్ర పరిశీలనగలదని ప్రస్తుతి పరిస్థితులు ఋజువు చేశాయి. ఆ దేశంలో పంపించినంత మన కక్షలు మన విధానం కాకూడదు. సమితిని శక్తివంతం చేయడంలో మనం అమెరికాలో కలిసి మెలిసి ప్రవర్తించాలి"

హైదరాబాదు ప్రభుత్వ ఉద్యోగుల కేటాయింపులలో మార్పు రాదు

పనిలో చేరకపోతే మానుకొన్నటు పరిగణిస్తామని ప్రభుత్వం హెచ్చరిక

హైదరాబాదు, నవంబరు 21 : రాష్ట్ర విభజన పర్యవసానంగా బొంబాయి, మైసూరు రాష్ట్రాలకు కేటాయించిన హైదరాబాదు రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులు ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందగానే వెళ్ళి అయా ఉద్యోగాలలో చేరాలి. అట్లా చేరకపోతే "ఉద్యోగాలను వదిలి వెళ్లిపోయిన" వారినిగా తియా ఉద్యోగులను పరిగణిస్తారని హెచ్చరిస్తూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది.

ప్రకటనలో ఇట్లా ఉన్నది: "తమకు లోగడ కేటాయించిన రాష్ట్రాలకు కాకుండా రాష్ట్రాలకు కేటాయించబడినవారిగా పరిగణింపబడి పని చేస్తే వారు భాగాన్నులు పెట్టుకున్న ఉద్యోగులలో స్పష్టమైన సమాధానమేమీ రాని ఉద్యోగులు వారి దరఖాస్తులను తోసివేసినట్టు గ్రహించారని. అయా ప్రభుత్వాల ఖర్చుతో పనిచేస్తే ఇతర రాష్ట్రాలకు కేటాయించబడినవారిగా లోగడ ఉద్యోగులు పెట్టుకొన్న దరఖాస్తులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిశీలించడం భారాన్ని భరించి విద్యార్థులకు కేటాయించిన సందర్భాలలో తప్ప ఇతరులకు చేసిన ఉద్యోగుల కేటాయింపులను ప్రభుత్వం పునఃపరిశీలించదని నిశ్చయం చేస్తున్నాం."

ప్రాంతీయ ఆందోళనలు ఎంతకాలం ఉంటుంది అనేవిషయంమీద కాకుండా హామర్ షెల్డ్‌తో జాపర్ మాట్లాడారు సూయజ్ ప్రాంతంనుంచి బ్రిటన్ ఫ్రాన్సుసైన్యాలు ఎప్పుడు వైదొలగేదీ స్పష్టమైన సమాచారం కావాలనికూడా జాపర్ తెలిపాడు. ఈ సైన్యాలను త్వరగా వెనక్కి రప్పించడానికి తగిన ప్రయత్నాలు చేయవలసిందిగా హామర్ షెల్డ్‌ను కోరినట్లు జాపర్ తెలిపారు. ఈ సైన్యాలు త్వరగా వెనక్కి రప్పించడానికి ఐక్యరాజ్యసమితి ప్రయత్నాలు చేయవలసిందిగా హామర్ షెల్డ్‌ను కోరినట్లు జాపర్ తెలిపారు. ఈ సమస్యపై సమితి తీర్మానాన్ని అనుసరించి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని కూడా సమితి కార్యదర్శి వాగ్దానం చేశారని కూడా తెలిపారు. ఈజిప్టులో ఏర్పాటుచేసిన సంకీర్ణం కాని బ్రిటన్ ఫ్రాన్సు సైన్యాలు ఈజిప్టు ప్రజలు సంతోషిస్తున్నారు. తమసైన్యాలను ఉపసంహరించడం కూడా సమితి తీర్మానాన్ని అనుసరించి జరుగుతుందని ఆశిస్తున్నారు. ఈజిప్టు ప్రజలు ఈ విషయంలో మాత్రం సంతోషించడం లేదు. ఈజిప్టులో ఏర్పాటుచేసిన కాని బ్రిటన్ ఫ్రాన్సుల విషయంలో మాత్రం ఈజిప్టు ప్రజలు సంతోషిస్తున్నారు. తమసైన్యాలను ఉపసంహరించడం కూడా సమితి తీర్మానాన్ని అనుసరించి జరుగుతుందని ఆశిస్తున్నారు. ఈజిప్టులో ఏర్పాటుచేసిన కాని బ్రిటన్ ఫ్రాన్సు సైన్యాలు ఎప్పుడు వైదొలగేదీ స్పష్టమైన సమాచారం కావాలనికూడా జాపర్ తెలిపాడు. ఈ సైన్యాలను త్వరగా వెనక్కి రప్పించడానికి తగిన ప్రయత్నం చేస్తామని హామర్ షెల్డ్ సూటిగా ఇచ్చారట. పశ్చిమాసియా సైనికతీర్మానాన్ని అనుసరించి కార్యక్రమాన్ని నిర్వహిస్తామనికూడా సమితి కార్యదర్శి వాగ్దానం చేశారనికూడా తెలుస్తోంది హామర్ షెల్డ్ విషయంలో ఈజిప్టులో ఏర్పాటై



మద్రాసు నగర స్టేడియంలో. శ్రీ నెహ్రూ పుట్టిన రోజాడు బాలికల క్రీడా విద్యాలయం. శ్రీయుతులు భక్తవత్సలం, కామరాజనాడారు, టి. టి. కృష్ణమాచారి, మాణిక్యవేలు పాల్గొనారు.



రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్‌ను నవంబరు 19 న కాంబోడియా మాజీ ప్రధాని శ్రీ సరోదం సిరిమాత్ సందర్శించారు.



ఇరాక్‌లో భారతరాయబారిగా నియమితులైన శ్రీ బి. యస్. హెచ్. బి త్యాబ్జీ, రాజకీయ నియామక పత్రాలను సమర్పించడానికి రాజప్రాసాదంలోకి వెళ్తున్నారు ప్రక్కనున్నది ఇరాక్ విదేశాంగశాఖ ప్రతినిధి.



మెల్బోర్న్ క్రీడోత్సవాలకు వెళ్లిన భారత వెయిట్‌లిఫ్టర్స్ (బరువునెత్తే యోధులు) బృందం-ఎడమనుంచి శ్రీ నారాయణరావు (ఆంధ్ర), శ్రీ పండమూడి రాజగోపాల్ (ఆంధ్ర), శ్రీ మహేంద్రబాహుకబాబీ (మైసూరు), శ్రీ ఈశ్వరన్ (మద్రాసు) శ్రీ ఈశ్వరరావు (ఆంధ్ర).

మంత్రివర్గంలో ప్రాతినిధ్యం

వెనుకబడిన జాతుల సంఘ అభ్యర్థన

బందరు, నవంబరు 16: వెనుకబడిన జాతులకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం యివ్వాలని, ఎన్నికల సందర్భంలో అభ్యర్థుల నిర్ణయంలో కూడా వెనుకబడిన జాతులకు జనాభా ప్రాతిపదికపై తగు ప్రాతినిధ్యం కల్పించాలని, ముఖ్యమంత్రిని, రాష్ట్రకాంగ్రెసు ఎన్నికల సంఘాన్ని కోరుతూ ఆంధ్రరాష్ట్ర వెనుకబడిన జాతుల సంఘ కార్యవర్గం తీర్మానించింది. తెలంగాణా ఆంధ్ర ప్రాంతాల సంఘాల విలీనానికి తర్పులు పాటించాలని నిశ్చయించారు. శ్రీ అనగాని భగవంతరావు అధ్యక్షత వహించారు. పంచాయతీలలో ఏకగ్రీవ అభ్యర్థుని పోటీపెట్టడం పనికిరానని పౌరులు పేర్కొన్నారు. భూసంస్కరణలు వెంటనే అమలు పరచాలని కోరారు. వెనుకబడిన జాతుల స్థితిగతుల అభివృద్ధికి తర్పులు నిర్ణయించేందుకు యీ సంఘాల కార్యకర్తల సమావేశం ఏర్పాటుచేయాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

లక్షలాది ప్రజలు వాడునది/
గుణమునకు-పరిమళమునకు
జామా ఆయిల్
అమర్‌కోస్ అసలు గ్లూకోస్ పౌడర్ ఉత్తమమైనదు బలమునకు
జామా రబ్బ
జామా ఆయిల్ & రబ్బ జలుబుకు దగ్గుకు తలనొప్పులకు
అమరచంద శోభాచంద
కడపనిలు

దేశంలో 18 వేల చౌక దుకాణాలు

ఆహారపరిస్థితి మెరుగైందని మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 20: సమయం కనిపెట్టి దేశం మొత్తంమీద 18 వేల చౌక విక్రయశాలలు నెలకొల్పినందువల్ల ఆహార ధాన్యాలధరలు అదుపులోకి వచ్చాయని ఆహార శాఖా మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ లోకసభలో శ్రీ కె. పి. తిపాఠీ వేసిన ప్రశ్నకు సమాధానంగా వెల్లడించారు.

ఆహార ధాన్యాలధరలు అదుపులోకి తెచ్చేందుకు తీసుకున్న చర్యలను వివరిస్తూ ఆయనిలా తెల్పారు. "ప్రభుత్వం ఇదివరకు టోకుగా పెద్దవర్తకులకు ఆహార ధాన్యాలు విక్రయించేది. అదను కలిపెట్టి వారు విశేషలాభాలు చేసుకుంటూ వచ్చారు. ఈ విషయం గమనించి ప్రభుత్వం ఇప్పుడు చిల్లర వ్యాపారులకే పరాపరి ధాన్యం విక్రయిస్తోంది. ఇలా విడుదల చేసిన పరుకుపు వారు స్వల్పలాభానికే అమ్మాలనికూడా శాసించింది. ఉదాహరణకు ప్రభుత్వం గోధుమలు మణుగు రు 14 లకు అమ్మి, రు 14½ కే వారు తిరిగి విక్రయించాలని నిర్ణయించింది. ఈ విధానానికి తోడు విదేశాలనుంచి అవసరమైనంత మేరకు గోధుమలు, బియ్యం దిగుమతి చేసుకున్నాం."

శ్రీ ఎ. కె. గోపాలన్ వేసిన మరొక ప్రశ్నకు సమాధానంగా శ్రీ జైన్ ఇలా అన్నారు: "అఖిలభారత రైతుసంఘం కోరినప్రకారం విత్తనాల నాణ్యతా లన్నిటికీ ముందుగానే వ్యవసాయ వస్తువుల ధరలు ప్రకటించడానికి సాధ్యంకాదు. వాటి ఉత్పత్తిఖర్చుల విషయంలో ఇంకా ప్రభుత్వానికి నిశ్చయమైన అంచనాలు అందలేదు. వ్యవసాయ వస్తువులధరలు ఇప్పుడు ఎక్కువగా ఉన్నమాట వాస్తవమే. అవి ఇంకా, పెరగకుండా ఉండేందుకు ఇప్పటికే అనేక చర్యలు తీసుకున్నాం"

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd. by S. Radha Krishna at the Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty St. Madras-1, Editor S. Sambha Prasad.

అంతర్రాష్ట్రీయ అమ్మకం బిల్లు

నూటికి రు 1 పన్ను విధింపు

ఢిల్లీ, నవం 21: అంతర రాష్ట్రీయ వ్యాపారంపై పన్ను వేయడానికి కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఇచ్చే బిల్లును లోక్‌సభలో ఆర్థికశాఖా మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రతిపాదించారు.

వివిధ రాష్ట్రాల మధ్య జరిగే వాణిజ్యంలోను కొన్ని ప్రత్యేక వస్తువులపై ఈ పన్ను వేస్తారు. బొగ్గు, దూది, ఇనుము, ఉక్కు, జనపనార, తోలువస్తువులు, నూనె గింజలకు ఈ పన్ను వర్తిస్తుంది.

ఒక ప్రదేశంలో పై వస్తువులను కొనడంలో ఉద్దేశాన్ని నిర్ణయించే సూత్రాలను కూడా ఈ బిల్లులో పేర్కొన్నారు. ఈ వస్తువులను ఇతర రాష్ట్రాలలో వాణిజ్యానికి కొన్నారో, ఇతర పనులకు ఎగుమతి చేయడానికి కొన్నారో ప్రభుత్వం తెలిసికొని పన్ను విధిస్తుంది.

అంతరరాష్ట్ర వాణిజ్యానికి కొనే వస్తువులపై నూటికి ఒకరూపాయి పన్ను విధిస్తారు. ఈ వస్తువులను అమ్మడానికి ప్రభుత్వ అనుమతి పొంది, వ్యాపారులు తమ పేరు నమోదు చేయించుకోవాలి. ఈరీతిని వచ్చిన ఏ రాష్ట్రంలో వచ్చిన పన్నును ఆ రాష్ట్రానికి పంచుతారు.

ప్రజాస్వామిక సామ్రాజ్య వాదులు

న్యూఢిల్లీ, నవంబర్ 20: ప్రజాస్వామిక ప్రభుత్వాలన్నీ దేశాల విస్తీర్ణం రీత్యా రెండు విభాగాలుగా విడదీసి అందులో బ్రిటన్ ఫ్రాన్సులు "ప్రజాస్వామిక సామ్రాజ్యవాదులు" అనాగరికులనీ వర్ణించారు.

విదేశీ వ్యవహారాల చర్చలో పాల్గొంటూ ఆయన ఇలా చమత్కరించారు.

పార్లమెంటులో ప్రతిపక్షాలన్నీ - కమ్యూనిస్టులు తప్ప - కలసి "జాతీయ ప్రతిపక్షం" గా యేర్పడాలని శ్రీ కృష్ణమేనన్ సూచించారు.

2 వేల మంది దొంగ పట్టభద్రులు

విశాఖ పోలీసుల చాకచక్యం

విశాఖపట్టణం, నవం 20. ప్రభుత్వ శాఖలలోను, వివిధ సంస్థలలోను ఉద్యోగులు సంపాదించిన సుమారు 2 వేల మంది "దొంగ పట్టభద్రులు" జారీ తాము తయారుచేసిన ఘనత పట్టణ పోలీసులాఖకు దక్కింది రెండేళ్ల క్రితం వేయిమంది జారీతాను, ఇప్పుడు మరో వేయిమంది జారీతాను తయారు చేశారు

ఈ పట్టభద్రులు పరీక్షలకు హాజరుకాకుండా వివిధ విశ్వవిద్యాలయాల డిగ్రీలు సంపాదించి ఉద్యోగాలు తెచ్చుకోగలిగారు అయితే వీరి జారీతా ఎలా బయటపడింది?

ఒక రైల్వే ఉద్యోగి ఇల్లు పోదాచేసే విశ్వవిద్యాలయాల ముద్రలు, డిగ్రీ పత్రాలు తయారు చేయడానికి కావలసిన పరికరాలు దొరికాయి పోలీసు దర్యాప్తు ప్రారంభిస్తే దాదాపు రెండేళ్లయింది మొదట ఇవి దొరికిన ఇంటిలోనే మళ్లీ ఇప్పుడు దొరికాయి (స్వ వి)

ప్రభుత్వ ముద్రణాలయం ఉద్యోగుల సంఘం

కర్నూలు, నవంబరు 20: ఆంధ్ర ప్రభుత్వ ముద్రణాలయం ఉద్యోగుల సంఘాన్ని హైదరాబాదు ప్రభుత్వ ముద్రణాలయం ఉద్యోగుల సంఘంతో త్వరగా కలిపి వేయవలసిందిగా నిన్న జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆంధ్ర ప్రాంతి ప్రభుత్వ ముద్రణాలయ ఉద్యోగుల సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది శ్రీ ఎస్. వజీర్ అహమ్మద్ అధ్యక్షత వహించారు ప్రభుత్వ ముద్రణాలయంలో పని చేస్తున్న తాత్కాలిక ఉద్యోగులను క్రమబద్ధం చేసి, హైదరాబాదు, గుంటూరు, కర్నూలులలోని ప్రభుత్వ ముద్రణాలయాలలోని ఉద్యోగులందరికీ ఒక రకం వేతనాలను ఇప్పించవలసిందిగా కోరారు హైదరాబాదు, గుంటూరులలోని ప్రభుత్వ ముద్రణాలయాల ఉద్యోగుల సంఘం ప్రతినిధులు కూడా సమావేశానికి వచ్చారు

తంతితపాలా ఉద్యోగుల నాటక ప్రదర్శన

కర్నూలు, నవంబరు 20. తంతి తపాలాశాఖ డైరెక్టరు కార్యాలయం ఉద్యోగులు ఈనెల 17 న 'బంగారు పంకెట్లు' అనే నాటికను ప్రదర్శించారు ఆ కార్యాలయం ఉద్యోగుల క్లబ్బు వార్షికోత్సవం సందర్భంలో ఇంకా ఇతర వినోద ప్రదర్శనలుకూడా జరిగినయి, డైరెక్టరు హెచ్. శ్రీరావు తదితర అధికారులు హాజరయ్యారు.

సారా నేరానికి కర్నూలులో ఇద్దరి అరెస్టు

కర్నూలు, నవంబరు 20 మోటారు కారు ట్యూబులో పట్టబడ్డంగా సారా చేరవేస్తున్న నేరానికి ఒకరినీ, ఒక పండలో సారాతీసుకువస్తున్న నేరానికి మరొకరినీ పోలీసు పట్టివేసి పోలీసు దర్యాప్తు ప్రారంభించారు.

కాఫూరి వ్యాసమూర్తి

నిజాంపట్నం, నవంబరు 20

శ్రీ కాఫూరి వ్యాసమూర్తికి రేవు పాలకుడు శ్రీ యస్. వంకాండయ్య అధ్యక్షతన సన్మానం జరిగింది. శ్రీ వ్యాసమూర్తి తాము ప్రకటింపనున్న రాజర్షి విశ్వామిత్ర చరిత్రంపై విపులంగా ఉపన్యసించారు.

రేవు ఉద్యోగులు శ్రీ వ్యాసమూర్తికి రూ. 101 ఇచ్చారు. శ్రీ వి సూర్యనారాయణమూర్తి అభినందన లర్పించారు.

కొత్తపల్లి వీరభద్రరావుకు సన్మానం

విశాఖపట్నం, నవంబరు 20: ఆంధ్ర విశ్వకళాపరిషత్తు 'డాక్టరేట్' బిరుదుపొందిన సాహిత్య విమర్శకులను శ్రీ కొత్తపల్లి వీరభద్రరావుకు విశాఖ రచయితల సంఘం ఇటీవల సన్మానం చేసింది. శ్రీ అబ్బూరి రామకృష్ణారావు అధ్యక్షతన సభ జరిగింది. శ్రీ మరూపా ప్రాచ్య కళాశాల అవతరణం పండితులు వేద వ్యక్తి వాదకంతో శ్రీ వీరభద్రరావును ఆశీర్వదించారు.

శ్రీ రామకృష్ణరావు తన ఉపన్యాసంలో శ్రీ వీరభద్రరావు సేవను కొనియాడారు, వారి కృషిని ప్రశంసించేటందుకు యిలాటి సభలు అవసరం అన్నారు శ్రీ వసంతరావు వెంకటరావు శ్రీ వీరభద్రరావు కృషిని ప్రస్తుతించారు

ఉస్మానియా విశ్వవిద్యాలయం సైన్సు కళాశాల

హైదరాబాదు, నవంబరు 19: ఉస్మానియా విశ్వవిద్యాలయం సైన్సు కళాశాల విద్యార్థిసంఘం ఆధ్వర్యాన విశ్వవిద్యాలయ సైన్సు కళాశాలలో ఈనెల 24 నుంచి 26 వరకూ సైన్సు ప్రదర్శన జరుగుతుంది అన్ని వైజ్ఞానిక శాఖలూ పాల్గొంటున్నాయి

నేడే చూడండి
మ్యాటినీతో ప్రారంభం

విజయవాడ — శ్రీ మారుతి
గుంటూరు — శ్రీ లక్ష్మి
బిమల్ రాయ్ సమర్పించు
'పరివార్' (హిందీ)
కలసి మెలసి ఉన్న అయిదుగురు అన్నదమ్ముల సంసారంలో గాలిదుమారం లేచింది అది ఎలా పరిష్కరించాలో ఈ చిత్రంలో చూచి మీ వాళ్ళకు చెప్పండి.
—నవయుగ

వినూతనమైన
స్టాండర్డ్ వాన్‌గార్డ్ III

ఈ వినూతన వాన్‌గార్డ్ III కారు అందమైనదనేకారు—ప్రపంచంలోగల అత్యుత్తమ కార్లకు సరిసాటిగా ఉండడంచేత, మీరు ఈ కారును ఆ వేనివక్కనైనా పార్కుచేయగలుగుతారు. కారులో విలాస ప్రయాణం విలాసు వుంటుంది, దానిని గురించి మీకొక పూర్తి నవీన భావాన్ని ఈ కారు కలిగిస్తుంది. సీటులన్నీ తక్కువ పార్శ్వ ప్రమాణంలోపుగానే అమిడివున్నాయి. కావున, ఎంతో సౌఖ్యంగా వుంటుంది. కారువెనక ప్రక్కన మీరు మీ వెంబడి తీసికొని పోవలసిన సామానులన్నింటిని నర్తుకోగలిగినంత పొడవూ వెడల్పుగల బూటు వున్నది.

ఈ వినూతన వాన్‌గార్డ్ III కారును నడిపించు 2-లీటర్ల ఎంజిన్ అత్యాధునికమైనది యాంత్రిక నిర్మాణ విషయంలో ప్రపంచ విఖ్యాతిగాంచిన కంపెనియే దీనిని తయారు చేసినది.

స్టాండర్డ్ డిజైనర్లూ ఇంజినియర్లూ చేరి వాన్‌గార్డ్ III కారు త్రైవడు, ప్రయాణకులయొక్క ప్రతి అత్యాధునిక సౌలభ్యాన్ని, సౌకర్యాన్ని ఒనగూర్చి, ప్రయాణం అత్యంత సుఖప్రదంగానూ, సురక్షితంగానూ ఉండునట్లు నిర్మించి యున్నారు.

ఇది చరిత్రాత్మకమైనది

ది యూనియన్ కం. (మోటార్స్) ప్రైవేట్ లిమ్, మదరాసు - బెంగళూరు - ఉపకమండలం

అసియా, ఆఫ్రికా రాజ్యాలసమావేశం

త్వరలోనే జరిగేఅవకాశం

కొలంబో, నవంబరు 20 బాండుంగ్ సమావేశాన్ని పోలిన ఆసియా, ఆఫ్రికా రాజ్యాలసమావేశం త్వరలోనే జరగ వచ్చునని తెలుస్తోంది ఈ విషయంలో ఆరబ్ రాజ్యాలు ఒకరి అభిప్రాయాన్ని ఒకరు తెలిసికొంటున్నారని ఇక్కడి పత్రికలలో వార్తలు వెలువడుతున్నాయి

ఐతే ఈసమావేశం ఇప్పుడు జరగడం అవసరమనే కొంతమంది భావిస్తున్నారు. ఎందుచేతనంటే సమితిలో ఈదేశాలకలిసి కట్టుగానే వ్యవహరిస్తున్నాయి. పైగా, తమతమ అంతరంగిక వ్యవహారాలలో ఆయా ప్రభుత్వాలు మునిగిఉన్నాయి ఇందువల్ల అన్ని రాజ్యాలకూ అనుకూలమైన తేదీని నిర్ణయించడంకూడా కష్టమే

గఫార్‌ఖాన్ ఆరోగ్యం క్షీణిస్తోంది

లాహోరు, నవంబరు 21 ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ ఆరోగ్యం ఏమీ బాగుండలేదని, శ్రీ సయీద్ అకీల్ షా పేరు పెట్టడి చేశారు. ఈయన నిన్న పేషావర్‌నుంచి కైబరులో చూశారు

తేయాకు ఎగుమతి సౌకర్యాలు

లోక్‌సభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, నవం 20. 1955 నూన్ 31 తో అంతమైన అంతర్జాతీయ తేయాకు ఒప్పందం పొడిగింపు విషయం ఇంకా సంప్రతింపుల దశలో వుందని వాణిజ్యపర పరిశ్రమల మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో నేడు లోక్ సభలో చెప్పారు. పంటలో సగంవరకు ఎగుమతి కావడానికి తేయాకు తోటలకు అనుమతి తాత్కాలికంగా యివ్వమని తేయాకు సంస్థను ఆదేశించినట్లు తెలిపారు. ఇంకా ఎక్కువ ప్రాంతంలో పంటపండించే అవసరం లేదన్నారు

వియత్నాంకు భారత సరుకులు

దక్షిణ వియత్నాంలో భారతీయ సరుకులకు విక్రయశాలలు గురించి చర్చలు సాగుతున్నాయని శ్రీ డి. పి. కర్మార్కర్, శ్రీ యస్. యన్. కాను ప్రశ్నకు జవాబు చెప్పారు.

శ్రీ నెహ్రూ మాట్లాడుతూ భారతీయ వ్యాపారులందరూ దక్షిణ వియత్నాంలో పెద్ద ఎత్తున వ్యాపారం జరిపేవారేగనుక చిన్నతరగతి వ్యాపారాన్ని జాతీయం చేయడంవల్ల మనకు పట్టిన నష్టం ఏమీలేదన్నారు.

ఆకలి చావులు

ఆరుగురు మృతి

కర్నూలు, నవంబరు 20 ఆకలి చావులు ఆరుగురు సంభవించినట్లు ఆదోని తాలూకా పత్రికలు తెలిపాయి. ఆదోని తాలూకా పత్తికొండ గ్రామంలో ఆకలి చావులు సంభవించినట్లు